వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 71 విశాఖపట్నం, 22 డిసెంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ఉచిత పథకాల వల్ల ఒక రాష్ట్ర ప్రభుత్వం జీతాలివ్వలేని స్థితిలో ఉంది



**న్యూఢిల్లీ:** దేశంలో కొనసాగుతున్న ఉచిత పథకాలు, సబ్సిడీలపై కేంద్ర ప్రభుత్వం తన మనసులో మాట బయటపెట్టింది. ఉచిత పథకాలు/సబ్సిడీలు దేశ ఆర్థిక వ్యవస్థ, ఖజానాకు భారంగా పరిణమించాయని భావిస్తోంది. కొన్ని రాష్ట్రాలు నిధులను దుర్వినియోగం చేస్తోన్నాయని స్పష్టం చేసింది. ఉచిత పథకాలు/సబ్సిడీలను కొనసాగించాల్సి వస్తే- రాష్ట్రాలు కొన్ని మార్గదర్శకాలు, నిబంధనలను పాటించాల్సి ఉంటుందనీ స్పష్టం చేసింది కేంద్ర ప్రభుత్వం.

ఉచిత పథకాలు/సబ్సిడీల కొనసాగింపుపై రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. తాను చెప్పదలచుకున్నది సూటిగా, నిర్మొహమాటంగా బయటపెట్టారు. ఉచిత పథకాలు సందర్భోచితంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అంతే తప్ప ఇష్టానుసారంగా వాటిని అమలు చేయకూడదని పేర్కొన్నారు. ఉచిత పథకాలు, సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వాలు పారదర్శకంగా అమలు చేయాల్సి ఉందని సూచించారు.

**చట్టబద్ధత అవసరం..** ఉచిత పథకాల అమలుకు చట్టబద్ధతను కల్పించాల్సిన అవసరం కూడా ఉందని నిర్మల సీతారామన్ తేల్చి చెప్పారు. అది కూడా ఆర్థిక శాఖ రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో ఈ పథకాలను పొందుపరిచి, నిధులను కేటాయించుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రాలకు ఆదాయం ఉంటే, పథకాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకుంటే- ఎవరైనా ఎందుకు అభ్యంతరం చెబుతారని ప్రశ్నించారు.

**వాటికే మద్దతు..** విద్య, వైద్య రంగాలతో పాటు రైతులకు ఇచ్చే పలు రాయితీలను కొనసాగించడానికి తాము కూడా పూర్తిగా సమర్థిస్తామని నిర్మల సీతారామన్ అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులకు ఇచ్చే రాయితీలను కొనసాగిస్తామని ఆమె చెప్పారు. రైతులు, పేద కుటుంబాల వారికి సబ్సిడీలు అందాలనేది తమ లక్ష్యమని వివరించారు.

**జీతాలు ఇవ్వలేకపోతోంది..** ఉచిత పథకాలు/సబ్సిడీలను అమలు చేస్తోన్న ఒక రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలను చెల్లించలేకపోతోందంటూ మీడియాలో కథనాలు వస్తోన్నాయని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యోగులు ఆందోళనలు కూడా చేస్తోన్నారని గుర్తు చేశారు. అదే

(మిగతా 2లో)

## విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల కు బైజ్యూస్ ట్యాబ్ ల పంపిణీ కార్య క్రమాన్ని జిల్లా స్థాయిలో ఆనందపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు.

ముందుగా రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బాపట్ల జిల్లా యడ్లపల్లి గ్రామం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ పంపిణీ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు.

అనంతరం ఆనందపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ విద్యా సంస్థలలో నాడు నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ను కార్పో రేట్ స్కూల్స్ కు దీటుగా సుందరీకరణ చేసి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యా కానుకలో భాగంగా విద్యార్థులను ప్రపంచంతో పోటీ పడేలా చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యా, అభ్యాస అంతరాన్ని తగ్గించడం కోసం మరియు అభ్యసన ఫలితాలను డిజిటల్ పరికరాల కంటెంట్ ను ఉపయోగించి విద్యను అభ్యసించడం ద్వారా ప్రపంచ స్థాయి విద్యార్థులుగా తయారు చేయుటకు ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ యొక్క ప్రీమియం కంటెంటును లోడ్ చేసిన ట్యాబ్ లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో 11,223 విద్యార్థులకు 1,116 మంది ఉపాధ్యాయులకు కలిపి మొత్తం 12,339 ట్యాబ్ లను పంపిణీ చేస్తున్నామన్నారు.

భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ చదువుతోనే సుజ్ఞానం తో కూడిన భవిష్యత్తు ఉందని గతంలో ప్రభుత్వ పాఠశాలలు అంటే సమాజంలో చిన్నచూపు ఉండేదని, జగనన్న ఆలోచనతో విద్య విధానంలో పలు సంస్కరణలు అమలు చెసి విద్యార్థులు కు స్వర్ణ యుగం తీసుకొచ్చారని అన్నారు. అంతేకాక ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవంతో కూడిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. భీమిలి నియోజక వర్గంలో 2049

(మిగతా 2లో)

## 26న శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**శ్రీశైలం:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 26న శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించనున్నారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామివారలను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 'ప్రసాద్' స్కీమ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో దేవస్థానం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ మేరకు మంగళవారం దేవస్థానం ఈవో లవన్న పర్యాటక శాఖ, దేవస్థాన అధికారులతో కలిసి క్షేత్ర పరిధిలో ఏర్పాట్లను పరిశీలించారు.ఆలయ ప్రాగణం, హేమరెడ్డి మల్లమ్మ మందిరం సమీపంలో నిర్మించిన యాంపీ థియేటర్, హఠకేశ్వరం, శిఖరేశ్వరం వద్ద యాత్రికుల సౌకర్య కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పనుల్లో అలసత్వం చూపకుండా ఈ నెల 24వ తేదీ వరకు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల సూచిక బోర్డులు పెట్టాలని ఆదేశించారు. ఈవో వెంట ఈఈ రామకృష్ణ, పర్యాటక శాఖ ఏఈ ఈశ్వరయ్య, దేవస్థాన

(మిగతా 2లో)

## జగనన్న జన్మ దినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ॥ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినం సం దర్భంగా విశాఖపట్నం పాత జాలారి పేటలో గల బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు ట్రైనింగ్ తీసుకుం టున్న పేద మహిళలకు లిద్ కేప్ డైరెక్టర్ యజ్జల రాజకుమారి చేతుల మీదుగా విశ్రాంత పోలీస్ సూపరింటెండెంట్ యజ్జల ప్రేమ్ బాబు దుప్పట్లు పంపిణీ చేసారు. లిద్ కేప్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి జన్మ దిన శుభాకాంక్షలు మహి ళలతో నినాదాలు చేయించి , మాట్లా డుతూ మహిళలు కుటుంబ సంరక్షణా , జీవన విధానం ఏ విధంగా మెరుగు పరచుకోవాలి, కుటుంబములో మహి ళల పాత్ర మొదలగు విషయాలపై పలు సూచనలు యిచ్చారు. ముఖ్య మంత్రి గౌ॥ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని నిండుగా మెండుగా ఆశీర్వదించాలని దేవాది దేవుని ప్రార్ధించారు. ప్రేమ్ బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరకే మన ప్రియతమ ముఖ్యమంత్రి గౌ॥ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అంది స్తున్నరని ,అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభు త్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా పేద మహిళలల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి గౌ॥ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మనకు చేస్తున్న మేలులను మన జీవితములో మరచిపోకూడదని, వైఎస్సార్ పార్టీని మళ్ళీ మల్లి గెలిపించి మనం ఇంకా అభివృద్ధి చెందాలని హితవు పలికారు. తరువాత విశాఖ గేజిటేడ్ ఆఫీసర్స్ ప్రెసిడెంట్ విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ముఖ్యమంత్రిని స్లాగిస్తూ కుట్టు ట్రైనింగ్ తో పాటు ఫ్యాషన్ డిజైనింగ్ కూడా నేర్చుకోవాలని అందుకు మా అసోసియేషన్ సహకరిస్తుందని తెలిపారు. చివరగా ప్రేమ్ బాబు గారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రంలో బాల వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ విశ్రాంత ప్రొఫెసర్ నరవ ప్రకాష్, సెయింట్ అంథోని విశ్రాంత ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, కుట్టు ట్రైనింగ్ టీచర్ మణి, జలారిపేట పెద్దలు పాల్గొన్నారు.

## కాలేజి విద్యార్థులతో ప్రజాభిప్రాయ సేకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర గృహ నిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న, ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్, మున్సిపల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్, క్లైమేట్ స్మార్ట్ సిటీస్ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్, డేటా మెచ్యూరిటీ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్ అనే 4 అంశాలను కలిపి అర్బన్ అవుట్ కం ఫ్రేమ్‌వర్క్-2022ను విద్య, వైద్య, నీరు, పారిశుధ్యం, ఆహ్లాదకరం, రవాణా, హౌసింగ్, భద్రత, ఆర్థిక సామర్థ్యం, పర్యావరణ నిర్వహణ, జీవన సౌలభ్యం అనే అంశాలపై దేశంలోని 266 నగరాలలో ఈ డేటాని సేకరించటం జరుగుతుంది. ఈ సందర్భంగా జివిఎంసి స్మార్ట్ సిటీ సిబ్బంది, విశాఖ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోని విద్యార్థులకు సిటిజన్ పర్సెప్షన్ సర్వే పౌరుల అభిప్రాయంపై స్మార్ట్ సిటీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగర జీవన ప్రమాణాలపై విశాఖ స్మార్ట్ సిటీ అభివృద్ధికి వారి అభిప్రాయాలను తెలపాలన్నారు. అంతే కాకుండా విద్యార్థుల ద్వారా

(మిగతా 2లో)

## వినియోగదారుల హక్కులపై అవగాహన తప్పనిసరి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజంలో ప్రతి వినియోగదారుడు తన హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాయింట్ కలెక్టర్ కె .ఎస్ విశ్వనాథన్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఈ నెల 24న జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వరంలో ఆర్కే బీచ్ , కాళీమాత టెంపుల్ వద్ద సాయంత్రం 5 గం .లకు జరుగు 'జాతీయ వినియోగదారుల దినోత్సవం ' సందర్భంగా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వినియోగదారులకు వినియోగ హక్కు చట్టం గురించి సరియైన అవగాహన లేదని , ఇప్పటినుండి అయినా అర్థమయ్యేటట్లు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పుట్టినప్పటి నుంచి ప్రతి ఒక్కరూ వినియోగదారుడేనని తెలిపారు. ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారని, వారి హక్కులు,

(మిగతా 2లో)


ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013118088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

(మొదటి పేజీ తరువాయిలు)

## ఉచిత పథకాల వల్ల ఒక రాష్ట్ర ప్రభుత్వం జీతాలివ్వలేని స్థితిలో ఉంది

రాష్ట్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు రకాల ప్రకటనలు చేయడానికి, మీడియాలో అడ్వర్టయిజ్‌మెంట్లు ఇవ్వడానికీ పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తోందని అన్నారు. తెలంగాణ, బీఆర్ఎస్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేసినట్లు చెబుతున్నారు.

## విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు

మంది బాలికలకు 2113 బాలురకు 280 మంది ఉపాధ్యాయులు కు కలిపి 4442 ట్యాబ్ లు అందివ్వడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు సాంప్రదాయం నృత్యాలు ప్రదర్శించారు. అనంతరం యంపిపి శారాద ప్రియాంక ఆధ్వర్యంలో మండలం లో నిర్వహించిన వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది .

ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ సి రఘు వర్మ, బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారామ్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎగ్జామినేషన్ దేవానంద్ రెడ్డి, డిఇఓ చంద్రకళ, ఎమ్ డి ఓ లోవరాజు, ఎమ్ ఆర్ ఓ రామారావు, ఆనందపురం పాఠశాల కమిటీ చైర్మన్ చందక అప్పలస్వామి, ఎమ్ ఇ ఓ పద్మావతి, అధికారులు, అనధికారులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 26న శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించ నున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

డీఈ నర్సింహారెడ్డి, చంద్రశేఖరశాస్త్రి, నారాయణరావు, రంగ ప్రసాద్, రాజారావు, సీతారమేశ్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజి విద్యార్థులతో ప్రజాభిప్రాయ సేకరణ

తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పౌరుల అభిప్రాయ సేకరణలోనూ, రేటింగు లోనూ తమ అభిప్రాయలను తెలిపే విధంగా విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించాలన్నారు.

ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 లో భాగంగా జివిఎంసి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహించే సిటిజెన్ పర్సెప్షన్ సర్వే లో చురుకుగా పాల్గొనాలని, నగరంలో ప్రజల జీవన సౌలభ్యం, మెరుగుదల గురించి మీ అభిప్రాయాన్ని తెలియజేయాలని అభ్యర్థించారు. సర్వేలో పాల్గొనడానికి ఈ https://eol2022.org/ లింక్ లో గాని లేదా పోస్టర్‌లో ఉన్న QR కోడ్‌ను గాని స్కాన్ చేసి మన నగరానికి మంచి రేటింగ్ ను నమోదు చేసి దేశంలోనే మన విశాఖ స్మార్ట్ సిటీని అగ్రస్థానంలో నిలపాలని స్మార్ట్ సిటీ సిబ్బంది తెలిపారు.

సర్వేలో పాల్గొనటానికి చివరి తేది డిసెంబర్ 23, 2022. కాగా, పైన తెలిపిన సర్వేలో పాల్గొని, అలాగే సర్వే బృందం నేరుగా ముఖాముఖిగా నిర్వహించే సర్వేలో కూడా పౌరులు తమ అభిప్రాయాలను వారికి తెలియజేయాలన్నారు. అలాగే మన విశాఖ నగరానికి మంచి రేటింగ్ ని అందించి దేశంలోనే మన విశాఖపట్నంను అగ్రస్థానంలో నిలపాలని స్మార్ట్ సిటీ సిబ్బంది విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళా కళాశాల విద్యార్థులు స్పందించి మా నగరం కోసం మేము స్వచ్ఛందంగా పాటుపడతామని, ఐ సపోర్ట్ వైజాగ్ అనే నినాదాన్ని స్మార్ట్ సిటీ సిబ్బందికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల కాలేజ్ ప్రిన్సిపాల్ శోభా రాణి, స్మార్ట్ సిటీ ప్రతినిధులు, మహిళా కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన తప్పనిసరి

బాధ్యతల గురించి సరిగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 24న జరుగు 'జాతీయ వినియోగదారుల దినోత్సవం ' సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు వినియోగదారులకు తమ శాఖ నుండి కల్పించే పూర్తి సేవల వివరాలతో ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా వినియోగదారు స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజలకు వినియోగదారుల హక్కుల వివరాలు పూర్తిగా అర్థం అయ్యే రీతిలో వివరించాలన్నారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ' వినియోగదారుల కమిషన్ లో కేసులు ప్రభావంతంగా పరిష్కారం ' అనే అంశంపై జిల్లాలో వ్యాసరచన, చర్చా కార్యక్రమ పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గెలుపొందిన వారు ఈనెల 23న విజయవాడలో జరుగు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈనెల 24న ఆర్కే బీచ్ లో జరుగు ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖలు , స్వచ్ఛంద సంస్థలు పాల్గొని వారి శాఖలకు సంబంధించి ప్రదర్శన చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరమ్ కమిషన్ సభ్యులు వెంకటేశ్వరి ,పలు వినియోగదారుల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు , సంబంధిత శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 27 నుండి విశాఖలో అఖిల భారత డ్వాక్రా బజార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి జనవరి 7వ తేది వరకు విశాఖలో పోలమాంబ గుడి వెనుక ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్ నందు జరుగు' సరస్ ' అఖిల భారత డ్వాక్రా బజార్-2022 ఎక్సిబిషన్ కొరకు ఏర్పాట్లు పక్కాగా చేయాలని జాయింట్ కలెక్టర్ కె .ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డ్వాక్రా బజార్ ఏర్పాటుకు డిఆర్డీఏ పి.డి, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 3 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని 20 రాష్ట్రాలు ఈ డ్వాక్రా బజార్లో పాల్గొంటున్నయని అన్నారు. భారీ ఎత్తున జరుగుతున్న ఈ కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ ,పార్కింగ్, ట్రాఫిక్ కంట్రోల్ తదితర ఏర్పాట్లుకు పోలీస్ శాఖకు ఆదేశించారు. అంబులెన్సు,మెడికల్ క్యాంపు , తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. జీవీఎంసీ ద్వారా పారిశుద్యం , మొబైల్ టాయిలెట్లు , మంచినీరు, సుందరీకరణ పనులు చేయాలన్నారు. డ్వాక్రా బజార్ జరుగు పది రోజులు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని టాన్స్కో ఎస్ .ఈ కి ఆదేశించారు. ఫైర్ ఫైటర్స్ అందుబాటులో ఉంచాలని అగ్ని మాపక ఇన్స్పెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా డ్వాక్రా బజార్ లో మొబైల్ ఎ.టి.ఎమ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎల్.డి.ఎం కు తెలిపారు.

డిఆర్డీఏ పి.డి శోభారాణి మాట్లాడుతూ కార్యక్రమ ఏర్పాటుకు జిల్లాలో ఉన్న బ్యాంకర్లు, పరిశ్రమదారులు సహకరించాలని అన్నారు . సుమారు 150 నుండి 200 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. భారీ ఎత్తున జరుగుతున్న ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎమ్ శర్మ, జి.ఎం.డి.ఐ.సి గణపతి, జీవీఎంసీ, హెల్త్, పోలీస్, ఫైర్ ,ఏపి ట్రాన్స్కో , బ్యాంకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఆంధ్రాలో నే పెట్రోల్, డీజిల్ ధరలు అధికం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశం మొత్తంలో ఆంధ్రాలోనే డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కువ అనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. జగన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకులకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దారుణం అని అన్నారు.వైకాపా పాలనలో పేదలు బ్రతకలేని పరిస్థితి ఏర్పడింది అని అన్నారు.ఈ రోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాలు మేరకు అనకాపల్లి పట్టణం,84వ వార్డు, చేపల బజార్, నెయ్యిల వీది, ఉప్పల వారి వీధి, ప్రాంతాల్లో84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి- నీల బాబు ఆధ్వర్యంలోజరిగినా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు.

వైకాపా ప్రభుత్వం వలనే రాష్ట్రానికీ ఈ ఖర్మ పట్టిందని అన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ టిడ్కో గృహాల విషయంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,84వ వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యార్థులు ఉన్నతి స్థితికి చేరుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం అర్బన్ : రాష్ట్ర విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాధించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఉన్నారని చెప్పారు. బైజుస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు మంచి పాఠ్యాంశాలను డిజిటల్ విధానంలో బోధించుటకు ప్రభుత్వం ఒప్పందం చేస్తుకుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని అందుకు పేదరికం అడ్డు రాకూడదనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి అమ్మ ఒడి పథకం కింద పదిహేను వేల రూపాయలను ఆర్థిక సహాయం చేస్తుందని, మధ్యాహ్నం భోజనం, విద్యా కానుక కిట్లు అందించి వారి బాగోగులకు ముందడుగు వేస్తుందన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు కింద ఫీజు రీయింబర్స్మెంట్, వసతి గృహాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత సంకల్పానికి విద్యార్థులు అందరూ చేతులు కలపాలని, కృషితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ జరుగుతుందని ఇందుకుగాను ప్రభుత్వం 35 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని జిల్లాలో 9952 మంది 8వ తరగతి విద్యార్థులు ఉన్నారని, 1021 మంది ఉపాధ్యాయులకు మొత్తం 10973 టాబ్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. టాబ్ తో పాటు అందులో పెట్టిన సాఫ్ట్ వేర్ వెరసి ఒక్కో టాబ్ 32 వేల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్ పర్సన్ కే రుక్మిణీ, వైస్ చైర్మన్ ఐ గుణేశ్వరరావు, మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్పర్సన్ ఏం భాగ్యశ్రీ, జిల్లా డిప్యూటీ డిఈవో, మూడు మండలాల ఎంఈఓ లు, జడ్పీ హైస్కూల్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్పీలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


పంచాంగం

గురువారం 22-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

తిథి : బ. చతుర్దశి సా. 07.09
నక్షత్రం : అనూరాధ ఉ. 06.31
వర్జ్యం : ఉ. 11.32 ల 12.58



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# రీ సర్వేపై స్పష్టమైన అవగాహన ఉండాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రీ సర్వేపై స్పష్టమైన అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియపై మండల స్థాయి అధికారులు, సిబ్బందికి బుధ వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 102 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసామన్నారు. రీ సర్వే వంద సంవత్సరాల తరువాత జరగడం ఇందులో భాగస్వామ్యం కావడం గర్వంగా భావించాలని అన్నారు. రెండు వందల గ్రామాలు రెండవ విడతలో రీ సర్వే చేస్తున్నామని ఆయన చెప్పారు. భూమి హక్కు ఉన్న వారికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. రీ సర్వేలో భాగంగా డ్రోన్ ఫ్లై చేసి ఫోటోలు వాటికి అనుగుణంగా గ్రామ సభలు నిర్వహించి వివరాలు సేకరణ చేయాలని ఆయన అన్నారు. కనీసం ఐదు సార్లు గ్రామ సభలు నిర్వహించాలని ఆయన చెప్పారు. రీ సర్వే ప్రక్రియలో వినియోగించే పరికరాల వినియోగితపై అవగాహన ఉండాలని అన్నారు. రీ సర్వేను విజయవంతం చేయుటకు రెవిన్యూ, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. రెండు నెలల్లో వంద గ్రామాల్లో సర్వే పూర్తి చేయాలని లక్ష్యం విజయవంతం చేయాలని ఆయన కోరారు. మొదటి విడత పూర్తి చేసామని ఆ అనుభవంతో రెండవ విడత పక్కాగా, పకడ్బందీగా, తప్పులు తలెత్తని విధంగా స్పష్టతతో చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగాధపతులు శ్రీరామ మూర్తి, జ్ఞాన వేణి, సర్వే శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో స్కూళ్ళ అభివృద్ధికి 867 కోట్లు

**న్యూఢిల్లీ:** సమగ్ర శిక్షా పథకం కింద 2022-23లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, భవనాలు మరమ్మతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు 867 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు విద్యా శాఖ సహాయ మంత్రి శ్రీమతి అన్నపూర్ణ దేవి వెల్లడించారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ కేంద్రం విడుదల చేసిన నిధులలో ఈ ఏడాది డిసెంబర్ 15 నాటికి 823 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులుఅభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాడు నేడు పేరుతో వినూత్న పథకాన్ని రూపొందించిందని చెప్పారు.సమగ్ర శిక్షా పథకం కింద వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం చేపడుతున్న అత్యుత్తమ చర్యలు, వినూత్న విధానాలను ఇతర రాష్ట్రాలుకూడా అనుకరించేందుకు వీలుగా పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు "షాగన్ డిజిటల్ రెపోసిటారీ" వెబ్‌సైట్‌లోఅప్‌లోడ్ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

సమగ్ర శిక్షా పథకం కింద యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ ఫర్ ఎడ్యుకేషన్ డేటా బేస్ ద్వారా లోపాలను గుర్తించి నిర్ణయించిన విధంగా, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి స్వీకరించిన వినతుల ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, భవనాల మరమ్మతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని మంత్రి తెలిపారు. అవసరాలు, ప్రాధాన్యతల ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రతిఏటా కసరత్తు చేస్తాయని, అవి ఆయా రాష్ట్రాలవార్షిక కార్యాచరణ ప్రణాళికలోను, బడ్జెట్‌లోను ప్రతిబింబిస్తాయని మంత్రి వివరించారు.

# ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ స్కాన్ మరియు షేర్ సేవ ద్వారా ఆసుపత్రులలో వేగంగా ఓపీడీ నమోదు

**విజయవాడ, (పీఐబీ):** ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ స్కాన్ మరియు షేర్ సేవ ద్వారా ఆసుపత్రులలో వేగంగా ఓపీడీ నమోదు చేసుకునే సౌకర్యాన్ని జాతీయ ఆరోగ్య సంస్థ అందుబాటులోకి తెచ్చింది. 2022 అక్టోబర్ నెలలో ఢిల్లీలో ఒక ఆసుపత్రిలో ప్రయోగాత్మకంగా ప్రారంభమైన ఈ సౌకర్యం ప్రస్తుతం దేశంలో 18 రాష్ట్రాల్లో అమలు జరుగుతోంది. ఈ సౌకర్యం కింద 200 కి పైగా ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభమైన 75 రోజులు పూర్తి అయ్యే సమయానికి ఈ సౌకర్యం ద్వారా లక్ష మందికి పైగా రోగులు ప్రయోజనం పొందారు. ఓపీడీ సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎక్కువ శ్రమ లేకుండా వేగంగా పూర్తి కావడంతో రోగుల సమయం ఆదా అవుతోంది. సౌకర్యం ఉపయోగించి రోగులకు మెరుగైన సేవలు అందించే అంశంలో కర్ణాటక, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

రోగులు తమకు నచ్చిన ఏదైనా ఆరోగ్య అప్లికేషన్‌ను (ABHA యాప్, ఆరోగ్య సేతు యాప్, EkaCare, DRiefcase, Bajaj Health, PayTM వంటివి) ఉపయోగించి సౌకర్యం అందుబాటులో ఉన్న ఆసుపత్రి/ఆరోగ్య సేవా కేంద్రానికి చెందిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో పొందుపరిచిన తమ వివరాలు అందించడానికి వీలవుతుంది. పేరు, సంరక్షకుని పేరు, వయస్సు, లింగం, చిరునామా, మొబైల్ నెంబర్ మొదలైన వివరాలు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నుంచి నేరుగా హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌తో పంచుకోవడం ద్వారా డిజిటల్ నమోదు అవుతుంది. రోగి తన ఔట్ పేషెంట్ స్లిప్‌ని సేకరించడానికి మరియు వైద్యుడిని సందర్శించడానికి కౌంటర్‌ను సందర్శించవచ్చు.

సౌకర్యం వివరాలను జాతీయ ఆరోగ్య సంస్థ సీఈ డాక్టర్. ఆర్ ఎస్ శర్మ వివరించారు. " ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రభుత్వం ఇంటర్-ఆపరేబిలిటీని వ్యవస్థను అభివృద్ధి చేసి ఆరోగ్య సంరక్షణ సేవలు రోగులకు సులభంగా వేగంగా అందేలా చర్యలు అమలు చేస్తోంది. స్కాన్ %డ% షేర్ సౌకర్యం వల్ల దేశంలో వేలాది మంది రోగులకు రోజూ సహాయం చేసే సౌకర్యం . ఈ తక్షణ రిజిస్ట్రేషన్ సేవలు అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య సంస్థ దేశవ్యాప్తంగా వివిధ ఆసుపత్రులతో కలిసి పని చేస్తోంది. భాగస్వామ్య ఆరోగ్య సౌకర్యాలు వినియోగదారు ఎంచుకున్న అప్లికేషన్ మరియు HMIS మధ్య సాధారణ ఇంటర్-ఆపరేబిలిటీ ద్వారా, ఆసుపత్రులు మరియు రోగులు ఇద్దరూ ప్రయోజనం పొందుతారు' అని డాక్టర్ శర్మ తెలిపారు.

జాతీయ ఆరోగ్య సంస్థ అందుబాటులోకి తెచ్చిన ద్వారా ఓపీడీ రిజిస్ట్రేషన్ సులువుగా, ఎలాంటి సమస్యలు లేకుండా, ఖచ్చితంగా పనిచేస్తుంది. . ఈ ప్రక్రియ రోగికి తనంతట తానుగా రిజిస్టర్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. రిజిస్ట్రేషన్ కోసం ఎక్కువ సమయం క్యూలలో నిలబడకుండా చేస్తుంది. ఇది రోగులకు తక్షణ మరియు నిజమైన ప్రయోజనాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్య అవసరాలకు డిజిటల్ పరిష్కారాలను ఆమోదించేలా ప్రోత్సహిస్తుంది.

స్కాన్ & షేర్ సేవ ద్వారా ఓపీడీ టోకెన్ ఉత్పత్తికి సంబంధించిన అప్‌డేట్‌లు ABDM పబ్లిక్ డ్యాష్‌బోర్డ్ - https://dashboard.abdm.gov.in/abdm/ లో 'హెల్త్ ఫెసిలిటీ టోకెన్ జనరేటెడ్' ట్యాబ్ క్రింద అందుబాటులో ఉన్నాయి.

# దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడం ప్రధానం

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2023 కింద ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యవంతంగా పరిష్కరించడం ప్రధానమని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డా. పి.భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన జిల్లాకు సంబంధించి ఎస్ఎస్ఆర్-2023 కార్యకలాపాలపై ఈఆర్వో, ఏఈఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయా నియోజకవర్గాల ఈఆర్వోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా. పి.భాస్కర్ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా కొత్తగా ఓటరుగా నమోదు, తొలగింపు, ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సవరించడం, బదిలీ తదితరాలకు సంబంధించి 66,499 క్లెయిమ్‌లు, అబ్జెక్షన్లు వచ్చాయని.. వీటిలో ఇప్పటికే 49,476 దరఖాస్తుల పరిష్కారం జరిగిందని తెలిపారు. 2023, జనవరి 5న తుది జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఈ నెల 23 నాటికి దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తిచేయాలని సూచించారు. కాకినాడ జిల్లాలో దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ చాలా బాగా జరుగుతోందని.. ఇందుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కృషిచేస్తున్న ఈఆర్వో, ఏఈఆర్వోలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు చేసే భౌతిక పరిశీలన చాలా ముఖ్యమైందని.. ఈ పరిశీలనలు నాణ్యంగా జరిగేలా ఈఆర్వో, ఏఈఆర్వోలు చూడాలని సూచించారు. నాణ్యతా తనిఖీలు నిర్వహించాలని.. నిష్పక్షపాతంగా, పారదర్శకతతో, జవాబుదారీతనంతో దరఖాస్తుల పరిష్కారం జరగాలని భాస్కర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2023లో భాగంగా నవంబర్ 19, 20 తేదీలతో పాటు డిసెంబర్ 3, 4 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. 2022, నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8 వరకు ఫారం-6 ద్వారా 35,713 దరఖాస్తులను స్వీకరించినట్లు వెల్లడించారు. ఇందులో 18-19 వయసు వారి దరఖాస్తులు 14,583 ఉన్నట్లు వెల్లడించారు. వీటితో పాటు మొత్తం దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కుడా వైస్ ఛైర్మన్ కె.సుబ్బారావు, కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# క్లౌడ్ ఆధారిత వెబ్ యాక్సెసిబిలిటీ రిపోర్టింగ్ సొల్యూషన్ పై ఇన్నోవేషన్ ఛాలెంజ్ విజేతల సన్మాన వేడుకను నిర్వహించిన ఎన్ఐసి




**విజయవాడ, (పీఐబీ):** ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) క్లౌడ్-ఆధారిత వెబ్ యాక్సెసిబిలిటీ రిపోర్టింగ్ సొల్యూషన్ అభివృద్ధి కోసం డిజిటల్ ఇండియా ఇనిషియేటివ్ కింద జరిగిన ఇన్నోవేషన్ ఛాలెంజ్ సన్మాన వేడుకను నిర్వహించింది.

వికలాంగుల సాధికారత శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్ కుమార్ శర్మ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అమిత్ అగర్వాల్, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ రాజేష్ గెరా, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుశీల్ పాల్, ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అల్కా మిశ్రా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

మంత్రిత్వ శాఖలు/ విభాగాలకు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారులు, మార్గదర్శకులు, జ్యూరీ సభ్యులు, భాగస్వామ్య స్టార్టప్ లు ,పరిశ్రమకు చెందిన వాటాదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆధునిక టెక్నాలజీలను ఉపయోగించుకొని స్టార్టప్ ల యువ బృందాలు చేపట్టే ఇటువంటి చొరవలు ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి సహాయపడతాయని ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్ కుమార్ శర్మ అన్నారు.

వికలాంగుల సాధికారత విభాగం కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్ ఛాలెంజ్ లో పాల్గొన్న వారి చిత్తశుద్ధి ప్రయత్నాలను ప్రశంసించారు. ఈ రకమైన ఆవిష్కరణ సవాళ్లు వికలాంగుల కోసం స్వదేశీ డిజిటల్ సాధనాలు ,పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సహాయ పడతాయని అన్నారు. ఈ సవాళ్లు విస్తారమైన , అభివృద్ధి చెందుతున్న మార్కెట్ కు సేవ చేయడానికి ,ప్రయోజనం చేకూర్చే దేశీయ మేధో సంపత్తి (ఐపి) తో ప్రపంచ ప్రభావాన్ని సృష్టించడానికి భారతదేశానికి సహాయపడతాయి.

వికలాంగుల సాధికారత శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్, ఎలక్ట్రానిక్స్ ,ఐటి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అల్కేష్ కుమార్ శర్మ విజేతలను సత్కరించారు ఆదర్శప్రాయమైన ,సృజనాత్మక ప్రయత్నాలకు గానూ షార్ట్ లిస్ట్ చేసిన స్టార్టప్ లకు ప్రోత్సాహం తెలిపారు.

(క్లౌడ్ ఆధారిత వెబ్ యాక్సెసిబిలిటీ రిపోర్టింగ్ సొల్యూషన్ పై ఇన్నోవేషన్ ఛాలెంజ్ విజేతలను సత్కరిస్తున్న ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి మంత్రిత్వ శాఖ వికలాంగుల సాధికారత శాఖల కార్యదర్శులు )

వినూత్న ఆలోచనలఆధారంగా ఐదు స్టార్టప్ లను నిపుణులతో కూడిన ఎంపిక బృందం షార్ట్ లిస్ట్ చేయగా, బహుళ దశల ఛాలెంజ్ తరువాత గ్రాండ్ జ్యూరీ తుది విజేతను ఎంపిక చేసింది.

ఎంవిపి (కనీస ఆచరణీయ ఉత్పత్తి) ను అభివృద్ధి చేయడానికి ఐడియాషన్ దశలో 5 టీమ్ లను షార్ట్ లిస్ట్ చేశారు మరియు ఫంక్షనల్ ప్రొడక్ట్ ను రూపొందించడానికి 2 టీమ్ లు ఎంపిక చేయబడ్డాయి.

కనీస ఆచరణీయ ఉత్పత్తి (మినిమం వయబుల్ ప్రొడక్ట్- ఎంవిపి) ని అభివృద్ధి చేయడానికి, ఐడియేషన్ దశలో ఐదు టీమ్ లను షార్ట్‌లిస్ట్ చేశారు. ఫంక్షనల్ ప్రొడక్ట్ ను రూపొందించడానికి రెండు టీమ్ లను ఎంపిక చేశారు.

**షార్ట్ లిస్ట్ చేయబడ్డ టీమ్ లు:**

సుమతక్ టెక్నాలజీస్ ఎల్ఎల్ పి,

యు ఐ ఎ ఐ టెక్నాలజీస్ ఎల్ఎల్ పి,

ఎస్ ఎ ఐ వి బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐ ఎస్ టి ఇ ఎం ప్రైవేట్ లిమిటెడ్

ఇన్ స్టంట్ పోస్ట్ ప్రింటర్స్ అండ్ స్కానర్స్ ప్రైవేట్ లిమిటెడ్

స్టార్టప్ ఎకోసిస్టమ్ ను ప్రోత్సహించే స్ఫూర్తితో, ఆరు నెలల్లో వారి పరిష్కారాన్ని (సొల్యూషన్) మెరుగుపరచడానికి, స్వీకరించడానికి, పరిగణించడానికి, మళ్లీ సమర్పించడానికి రన్నర్ అప్ లను అనుమతించాలని జ్యూరీ నిర్ణయించింది.

దివ్యాంగులకు వికలాంగులకు సార్వత్రిక ప్రవేశ లభ్యత కోసం ఉద్దేశించిన దేశవ్యాప్త ప్రచారం - యాక్సెసిబుల్ ఇండియా క్యాంపెయిన్ (సుగమ్య భారత్ అభియాన్) కు అనుగుణంగా ఈ సవాలు ఉంది.

వివరాలు https://guidelines.india.gov.in వద్ద చూడవచ్చు.

సుమతక్ టెక్నాలజీస్ ఎల్ ఎల్ పి ఈ ఇన్నోవేషన్ ఛాలెంజ్ విజేత. టెస్టింగ్ రిపోర్టింగ్ ద్వారా ప్రభుత్వ సంస్థలకు తమ వెబ్ ఉనికి స్థితిని తనిఖీ చేయడానికి అధికారం ఇచ్చే వెబ్ యాక్సెసిబిలిటీ రిపోర్టింగ్ సొల్యూషన్ 'సుగమ్య వెబ్' ను ఈ బృందం అభివృద్ధి చేసింది. ఈ సొల్యూషన్ జి ఐ జి డబ్ల్యు వంటి అంతర్జాతీయ ,జాతీయ ప్రమాణాల ఆధారంగా అభివృద్ధి చేయబడింది. ఇంకా వెబ్ సైట్ ప్రవేశ స్థితిపై ఖచ్చితమైన నివేదికను అందిస్తుంది. వెబ్ పేజీలలో ఏదైనా యాక్సెస్ బిలిటీ సమస్యలు గుర్తించిన చోట ఇది కోడ్ స్నిపెట్లను ఖచ్చితంగా గుర్తించగలదు.

గుర్తించిన ఏదైనా యాక్సెస్ బిలిటీ సమస్యను ఎలా పరిష్కరించాలనే దానిపై సుగమ్య వెబ్ సిఫార్సులను కూడా పంచుకుంటుంది. ఇది అన్ని ప్రభుత్వ వెబ్ సైట్లు ,మొబైల్ అనువర్తనాల యాక్సెస్ బిలిటీ స్కోర్లను కూడా పోలుస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ఉపయోగించడం ద్వారా యాక్సెసబిలిటీ రిపోర్టింగ్ వేగం, ఆటోమేషన్ ,ఖచ్చితత్వాన్ని పెంచవచ్చు.

ఆవిధంగా , ఇది అందరికీ అంతరాయం లేని డిజిటల్ అనుభవాన్ని అందించాలనే కలను సాకారం చేయడంలో ప్రతి ప్రభుత్వ సంస్థ చేతులు కలపడానికి సాధికారత కల్పించగల శక్తివంతమైన సొల్యూషన్.

ఈ వెబ్ యాక్సెసబిలిటీ రిపోర్టింగ్ సొల్యూషన్ నెక్స్ట్ జెన్ ఎన్ఐసి నేషనల్ క్లౌడ్ లో సాఫ్ట్ వేర్ నిర్వచిత మౌలిక సదుపాయాలలో చేర్చబడింది. వెబ్ ఇన్ఫర్మేషన్ మేనేజర్లు , నోడల్ ఆఫీసర్లు అన్ని ప్రభుత్వ సంస్థల నుండి ప్రాప్యత కోసం తమ వెబ్ సైట్ల ప్రాప్యత స్థితిని తనిఖీ చేయడానికి నమోదు చేసుకోవాలి.

సొల్యూషన్ ధృవీకరణ సాధనంగా %శ్రీ% ఉద్దేశించబడలేదు, అయితే, సర్టిఫైయింగ్సంస్థలు (ఎస్ టి క్యు సి వంటివి) ఈ పరిష్కారాన్ని ఉపయోగించి ధృవీకరణ ప్రక్రియ ఆటోమేటెడ్ రిపోర్టింగ్ దశను నిర్వహించగలవు

ఎన్ఐసి డిడిజి శ్రీమతి అల్కా మిశ్రా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చిరస్మరణీయంగా చేసినందుకు అతిథులకు , హాజరైన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# 17883కోట్లతో ఏపీలో జాతీయ రహదారుల విస్తరణ

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో17883.69 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో22 జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ ప్రాజెక్టలను చేపట్టినట్లు రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ రాజ్యసభకు తెలిపారు. వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ఈ ప్రాజెక్టలు వేర్వేరు దశల్లో అమలులో ఉన్నట్లు తెలిపారు. 17883 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన రహదారుల అభివృద్ధి, విస్తరణ ప్రాజెక్టల కోసం ఈ ఏడాది నవంబర్ 25 నాటికి 5042.74 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. 2909 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ఆనందపురం-పెందుర్తి-అనకాపల్లి 6 లేన్ల జాతీయ రహదారి అభివృద్ధి కోసం ఇప్పటికే 1641.75 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. అలాగే 1194.57 కోట్ల వ్యయంతో చేపట్టిన గొల్లపూడి-చిన్నకాకాని విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం 281.94 కోట్ల ఖర్చు చేసినట్లు తెలిపారు. 1128.68 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆలూరు- జక్కువ సెక్షన్ ఆరు లేన్ల జాతీయ రహదారి అభివృద్ధి కోసం 112.36 కోట్ల రూపాయలు, 767.75 కోట్లతో చేపట్టిన జక్కువ-కొర్లాం సెక్షన్ 6 లేన్ల రహదారి పనుల కోసం 113.58 కోట్లు, 957.43 కోట్లతో చేపట్టిన కొర్లాం-కంతకాపల్లి 6లేన్ల అభివృద్ధి కోసం 247.97 కోట్లు, 923.81 కోట్లతో చేపట్టిన కంతకాపల్లి-సబ్బవరం 6లేన్ల అభివృద్ధి కోసం 142.86 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గన్నవరం సమీపంలో విజయవాడ ఎయిర్ పోర్టు వద్ద జాతీయ రహదారిపై హాఫ్ ఫ్లైఓవర్‌ను 29.34 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. 1889 కోట్లతో రేణిగుంట-నాయుడుపేట మధ్య 6 లేన్ల జాతీయ రహదారి అభివృద్ధి కోసం 322.59 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17883 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల కింద 2022 నవంబర్ 25 నాటికి 5042.74 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వివరించారు.

గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద ప్రత్యేకించి నిధులు కేటాయింపులు ఉండవని మంత్రి స్పష్టం చేశారు. పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కింద ఇంటర్ కనెక్టెడ్ మల్టీ మోడల్ ట్రాన్స్పోర్టేషన్ నెట్ వర్క్ సృష్టించి తద్వారా ఏకీకృత ఆర్థిక, ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, వాణిజ్య పరమైన పోటీ పెరగడం, ఎగుమతులు వృద్ధి, ఉద్యోగాలు కల్పన ఏర్పడుతుందని మంత్రి చెప్పారు. జాతీయ రహదారులు, రైలుమార్గం, జలమార్గాలు, టెలీకాం వంటి విభిన్న ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల మధ్య సమన్వయం ఏర్పడుతుందని అన్నారు. స్టీల్, పవర్, ఫెర్టిలైజర్, బొగ్గు వంటి పరిశ్రమలకు లాజిస్టిక్ సహకారం అందుతుందని అన్నారు. అన్ని మంత్రిత్వ శాఖల సమన్వయ ప్రణాళికతో సమగ్రాభివృద్ధి లక్ష్యంతో 2021 అక్టోబర్లో పీఎం గతిశక్తి మాస్టర్ ప్లాన్ ప్రారంభించినట్లు మంత్రి వెల్లడించారు.

# శబరిమల ఆలయానికి పోటెత్తిన భక్తులు

**తిరువనంతపురం:** కేరళలోని శబరిమల ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం తెల్లవారు జాము నుంచి భక్తుల తాకిడి పెరిగిందని ఆలయ నిర్వహణ కమిటీ తెలిపింది. ఈ నెల 11 నుంచి ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తున్నారని, ఈ నెల 12న గరిష్ఠంగా 1.07లక్షల మంది ఆలయాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. రద్దీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తగా ఏర్పాట్లు చేశామన్నారు. క్యూలో వేచి ఉన్న భక్తులకు అల్పాహారం, తాగునీరు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులతో పాటు ఆర్ఏఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సేవలను వినియోగించుకున్నట్లు హరిశ్చంద్ర నాయక్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. వార్షిక మండలం-మకరవిళక్కు ఉత్సవాల సందర్భంగా నవంబర్ 17న ఆలయ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించారు. తీర్థయాత్ర సీజన్‌లో మొదటి ఆరు రోజుల్లో 2.5 లక్షల మంది భక్తులు అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారని, రానున్న రోజుల్లో భక్తుల సంఖ్య పెరిగే సూచనలున్నాయని కేరళ దేవస్వం శాఖ మంత్రి కే రాధాకృష్ణన్ తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. డిఆర్ఎం/పనులు/ఎస్‌సి/185-194/2022/ఓటి తేది : 19.12.2022

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది : 13.01.2023 గం. 14.00 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం:- 01 ఈ-టెండరు నెం.: 185_ డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : డబ్ల్యుడి-ఎస్‌సి & విజెఐ-పిఆర్ఎల్ఐ సెక్షన్ : ఎస్‌డబ్ల్యు 1) ఎస్ఎస్ఇ/పి.వే/విజెఐ పరిధిలో టిఆర్ఆర్-జిజిడి స్టేషన్ల నడుమ కి.మీ. 90.200 నుండి 129.400 వరకు అప్ అండ్ డౌన్ లైన్లపై ప్రతిపాదిత సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు. మరియు ఎస్ఎస్ఈ పి.వే/బిడిజి సెక్షన్ యందు విజెఐ-పిఆర్ఎల్ఐ సెక్షన్‌లో విజెఐ-బిడిజి స్టేషన్ల నడుమ కి.మీ. 0.00 నుండి 64.95 వరకు సేఫ్టీ రిలేటెడ్ ప్రతిపాదిత ట్రాక్ పనులు. ఎస్‌డబ్ల్యు 2) ఎడిఇఎన్/విజెఐ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఎస్ఈ/పి.వే/ విజెఐ సెక్షన్‌లో డబ్ల్యుడి-ఎస్‌సి సెక్షన్ యందు మరియు ఎస్ఎల్ లైన్‌పై ఎస్ఎస్ఈ/పి.వే/బిడిజి సెక్షన్ విజెఐ-పిఆర్ఎల్ఐ సెక్షన్ యందు ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు. (సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు కాకుండా) అంచనా. టెండరు విలువ రూ.లలో. 1,52,50,632/- ధరావత్తు (రూ). 2,26,300/- పూర్తి చేయు కాలము నెలలలో:- 12, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 02 ఈ-టెండరు నెం.: 186_ డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : విజెఐ- పిఆర్ఎల్ఐ సెక్షన్ : ఎస్‌డబ్ల్యు 1) ఎస్ఎస్ఇ/పి.వే/పిఆర్ఎల్ఐ సెక్షన్‌లో ఎల్‌టిఆర్ఆర్-పిఆర్ఎల్ఐ స్టేషన్ల నడుమ కి.మీ. 200.92 నుండి 266.77 వరకు ప్రతిపాదిత సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు. ఎస్‌డబ్ల్యు 2) ఎడిఇఎన్/పిఆర్‌డిఆర్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/పి.వే/పిఆర్ఎల్ఐ సెక్షన్ యందు ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు (సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు కాకుండా) అంచనా. టెండరు విలువ రూ.లలో. 1,15,52,915/- ధరావత్తు (రూ). 2,07,800/- పూర్తి చేయు కాలము నెలలలో:- 12, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 03 ఈ-టెండరు నెం.: 187_ డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : విజెఐ- పిఆర్ఎల్ఐ సెక్షన్ : ఎస్‌డబ్ల్యు 1) ఎస్ఎస్ఈ/పి.వే/ యుడిజిఆర్ సెక్షన్ యందు కెపిపి-ఎల్‌టిఆర్ఆర్ స్టేషన్ల నడుమ ఎస్ఎల్ లైన్‌పై కి.మీ. 129.81 నుండి 200.92 వరకు ప్రతిపాదిత సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు. ఎస్‌డబ్ల్యు 2) ఎడిఇఎన్/పిఆర్‌డిఆర్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఈ/పి.వే/యుడిజిఆర్ సెక్షన్ యందు ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు (సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు కాకుండా) అంచనా. టెండరు విలువ రూ.లలో. 92,43,070/- ధరావత్తు (రూ). 1,84,900/- పూర్తి చేయు కాలము నెలలలో:- 12, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 04 ఈ-టెండరు నెం.: 188_ డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : విజెఐ- పిఆర్ఎల్ఐ & బిబిడిఆర్- జిఆర్ సెక్షన్లు ఎస్‌డబ్ల్యు 1) విజెఐ-పిఆర్ఎల్ఐ సెక్షన్‌పై ఎస్ఎస్ఈ/పి.వే/పిబిడిఆర్ సెక్షన్ యందు ఎంటిఎం-కెపిపి స్టేషన్ల నడుమ ఎస్ఎల్‌పై కి.మీ. 64.95 నుండి 129.81 వరకు మరియు కెహెచ్ఎన్‌పి-టిజిఎస్‌పి స్టేషన్ల నడుమ 0.00 నుండి 97.70 వరకు ఎస్ఎస్ఈ/పి.వే/హెచ్ఎంబిడి సెక్షన్ యందు ప్రతిపాదిత సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు. ఎస్‌డబ్ల్యు 2) ఎడిఇఎన్/పిబిడిఆర్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఈ/పి.వే/బిబిడిఆర్ యందు విజెఐ-పిఆర్ఎల్ఐ సెక్షన్ యందు మరియు ఎస్ఎస్ఈ/పి.వే/హెచ్ఎంబిడి సెక్షన్ యందు ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు (సేఫ్టీ రిలేటెడ్ పనులు కాకుండా) అంచనా. టెండరు విలువ రూ.లలో. 1,60,11,512/- ధరావత్తు (రూ). 2,30,100/- పూర్తి చేయు కాలము నెలలలో:- 12, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 05 ఈ-టెండరు నెం.: 189_ డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : డబ్ల్యుడి-ఎస్‌సి సెక్షన్: ఎస్‌డబ్ల్యు 1) ఎస్ఎస్ఈ/పి.వే/ఎల్‌పిఐ సెక్షన్ యందు జిజిడి-ఎస్ఎన్ఎఫ్ స్టేషన్ల నడుమ అప్, డౌన్ లైన్లపై కి.మీ. 129.400 నుండి 174.65 వరకు మరియు టిఎల్‌పిఆర్-ఆర్‌సిపిటి స్టేషన్ల నడుమ కి.మీ. 0.00 నుండి 4.745 వరకు ప్రతిపాదిత సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు. ఎస్‌డబ్ల్యు 2) ఎడిఇఎన్/విజెఐ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఈ/పి.వే/ఎల్‌పిఐ సెక్షన్ యందు ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు (సేఫ్టీ రిలేటెడ్ పనులు కాకుండా) అంచనా. టెండరు విలువ రూ.లలో. 92,14,298/- ధరావత్తు (రూ). 1,84,300/- పూర్తి చేయు కాలము నెలలలో:- 12, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 06 ఈ-టెండరు నెం.: 190_ డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : డబ్ల్యుడి-ఎస్‌సి సెక్షన్: ఎస్‌డబ్ల్యు 1) ఎస్ఎస్ఈ/పి.వే/టిడియు సెక్షన్ యందు ఎన్ఎడబ్ల్యు-డిఆర్ఆర్ స్టేషన్ల నడుమ అప్, డౌన్ లైన్లపై కి.మీ. 47.00 నుండి 90.200 వరకు ప్రతిపాదిత సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు. ఎస్‌డబ్ల్యు 2) ఎడిఇఎన్/టిడియు సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఈ/పి.వే/టిడియు సెక్షన్ యందు ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు (సేఫ్టీ రిలేటెడ్ పనులు కాకుండా) అంచనా. టెండరు విలువ రూ.లలో. 1,53,61,781/- ధరావత్తు (రూ). 2,26,900/- పూర్తి చేయు కాలము నెలలలో:- 12, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 07 ఈ-టెండరు నెం.: 191_ డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : డబ్ల్యుడి-ఎస్‌సి సెక్షన్: ఎస్‌డబ్ల్యు 1) ఎస్ఎస్ఈ/పి.వే/ఎస్ఈఎం సెక్షన్ యందు డబ్ల్యుడి-ఎన్ఎడబ్ల్యు స్టేషన్ల నడుమ అప్, డౌన్ లైన్లపై కి.మీ. 3.00 నుండి 47.00 వరకు ప్రతిపాదిత సేఫ్టీ రిలేటెడ్ ట్రాక్ పనులు. ఎస్‌డబ్ల్యు 2) ఎడిఇఎన్/టిడియు సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఈ/పి.వే/ఎస్ఈఎం సెక్షన్ యందు ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు (సేఫ్టీ రిలేటెడ్ పనులు కాకుండా) అంచనా. టెండరు విలువ రూ.లలో. 1,93,59,561/- ధరావత్తు (రూ). 2,46,800/- పూర్తి చేయు కాలము నెలలలో:- 12, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 08 ఈ-టెండరు నెం.: 192_సిఓ_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : సికింద్రాబాద్ స్టేషన్ వద్ద వాటర్ రీసైక్లింగ్ ప్లాంట్‌లో (24 నెలల పాటు) పని చేయించుట మరియు నిర్వహణ. అంచనా. టెండరు విలువ రూ.లలో. 39,35,393/- ధరావత్తు (రూ). 78,800/- పూర్తి చేయు కాలము నెలలలో:- 24, నిర్వహణ కాలము నెలలలో :- లేదు

వ.నెం:- 09 ఈ-టెండరు నెం.: 193_ సిఆర్_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : డబ్ల్యుడి-ఎస్‌సి సెక్షన్: ఎస్‌డబ్ల్యు 1) ఎస్‌సి-కెజెడ్‌జె & ఎస్ఎమ్ఎఫ్ ఎంఎల్‌వై సెక్షన్లు ఎల్‌సి గేట్ల వద్ద గేట్ లాడ్జీలకు మరియు రోడ్డు ఉపరితలమునకు వించ్‌పై మూతలతో సహా ప్రతిపాదిత అభివృద్ధి పనులు. ఎస్‌డబ్ల్యు 2) సికింద్రాబాద్-కాజీపేట్: ఎస్‌సి-కెజెడ్‌జె సెక్షన్ యందు ఇంటర్ లాక్డ్ ఎల్‌సిల కొరకు స్టాండర్ హైట్ గాజ్‌లు ఏర్పాటు చేయుట. అంచనా. టెండరు విలువ రూ.లలో. 1,52,04,516/- ధరావత్తు (రూ). 2,26,100/- పూర్తి చేయు కాలము నెలలలో:- 09, నిర్వహణ కాలము నెలలలో :- 36

వ.నెం:- 10 ఈ-టెండరు నెం.: 194_ఎస్_ఎస్‌సి_22_ఓటి, పని పేరు : కెజెడ్‌జె- బిజెడ్ఎ సెక్షన్: ఎల్‌సి నెంబర్లు అప్, డౌన్ అండ్ మూడవ లైన్ పోర్షన్‌పై ఆర్‌సిసి బాక్స్ సైజు 1X5.50X5.00ఎం పరిమాణంలో రోడ్డు అండర్ బ్రిడ్జిల నిర్మాణము. 1) ఎయిర్ పుషింగ్ విధానంలో డబ్ల్యుఎల్-సిఎల్ఈ స్టేషన్ల నడుమ కి.మీ. 384/12-14 వద్ద ఎల్‌సి నెం. 65(ఎం) వద్ద 2) ఎయిర్ పుషింగ్ విధానంలో ఎస్‌కెడి-ఐఎన్‌కె స్టేషన్ల నడుమ కి.మీ. 408/6-8 వద్ద ఎల్‌సీ నెం. 72(ఎం) వద్ద 3) ఎయిర్ పుషింగ్ విధానంలో ఎస్‌కెడి-ఐఎన్‌కె స్టేషన్ల నడుమ కి.మీ. 409/26-28 వద్ద ఎల్‌సీ నెం. 73(ఎం) వద్ద 4) బాక్స్ పుషింగ్ విధానంలో ఎంఎబిడి-జియుయు స్టేషన్ల నడుమ కి.మీ. 440/26-28 వద్ద ఎల్‌సీ నెం. 83(ఎం) వద్ద 5) బాక్స్ పుషింగ్ విధానంలో ఎంఎబిడి-జియుయు స్టేషన్ల నడుమ కి.మీ. 442/28-30 వద్ద ఎల్‌సీ నెం. 84(ఎం) వద్ద అంచనా. టెండరు విలువ రూ.లలో. 31,94,51,936/- ధరావత్తు (రూ). 17,47,300/- పూర్తి చేయు కాలము నెలలలో:- 18, నిర్వహణ కాలము నెలలలో :- 36

1. టెండరు దారులు ఈ-టెండరింగ్ విధానంలో మాత్రమే పాల్గొనవలెను. మ్యాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
2. ఔత్సాహిక టెండరుదారులందరూ ధరావత్తును ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా మాత్రమే చేయవలసిందిగా కోరడమైనది.
3. ఎటువంటి కారణము చూపకయే ఈ టెండరును రద్దు చేసుకొను అధికారమును రైల్వే పొందుపరచుకొని యున్నది.
4. ఔత్సాహిక టెండరుదారులందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపు సంఖ్యను పొంది టెండరుతో బాటుగా సమర్పించవలసిందిగా సూచించడమైనది.

A1496 ఎస్ఆర్. డిఇఎన్/కో-ఆర్డినేషన్/సికింద్రాబాద్

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు. మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345

# దేశంలోనే సంక్షేమ సామాజిక న్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్



ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదిన సందర్భంగా రామచంద్రపురం లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సమాచార సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మరియు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మాత్యులు ఆదిమూలం సురేష్ గారితో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధ వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు.దేశంలోనే డి బి టి ద్వారా అధిక మొత్తంలో సహాయం చేసి ప్రజలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సామాజిక న్యాయం లో కూడా అనేక రకాల పదవులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాధికారం తీసుకు వెళ్లిన ఆయన పనితనం భవిష్యత్ తరాలకి మార్గదర్శకం కావాలని కర్రి వేణుమాధవ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధికార ప్రతినిధి దార్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చైర్ కార్యాలయ సముదాయం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అంబేద్కర్ చైర్ కార్యాలయ సముదాయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్‌ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య ఏ.కె.ఎం పవార్, ప్రిన్సిపాల్స్ కె.శ్రీనివాస రావు, టి.శోభశ్రీ, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారాయణ, కె.బసవయ్య, ఐపిఆర్ చైర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఆచార్యులు పి.అర్జున్, ఎన్.విజయ్ మోహన్, టి.వెంకట కృష్ణ,ఏ.పల్లవి, వెంకటేశ్వర్లు, సెనేట్ సభ్యులు డాక్టర్ కుమార్ రాజ, వర్సిటీ ఆచార్యులు, సిబ్బంది పెద్దసంఖ్యల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహిస్తానన్నారు. లక్ష్యం దిశగా పనిచేస్తానని, ఈ ప్రయాణంలో అందరి సూచనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఆచార్యులు తనకు సహకారం అందించి, ప్రోత్సహించాలని కోరారు. అందరి ఆలోచనలు స్వీకరిస్తూ అంబేద్కర్ అధ్యయన కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# జిల్లాలో 10 గ్రామాలలో క్షయ వ్యాధి సర్వే

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధిని సమూలంగా తగ్గించే ఆశయంతో "టీ.బి.7 ఫ్రీ ఇండియా" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 గ్రామాలను ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ శారదాబాయి తెలిపారు. సరుగుడు, కొట్నాబిల్లి, వీరభద్ర పేట, పెదమునిడివాడ, మామిడిపాలెం, పొట్టిదొరపాలెం, నాగవరం, పెదపూడి అగ్రహారం, రాజయ్యపేట, పాయకరావుపేట గ్రామాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామం లో ఇద్దరు వాలంటీర్లు సర్వే నిర్వహిస్తారన్నారు. లక్ష మంది వరకు సర్వే చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. వారికి ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బాధితులను గుర్తిస్తారని అనుమానితుల 'కళ్లె' ను పరీక్షించి వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చికిత్స ప్రారంభిస్తారని చెప్పారు. సర్వే నివేదిక ఎప్పటికప్పుడు అందించడంతో పాటు క్షయ నమోదైన రోగులకు వెంటనే వైద్య చర్యలు చేపడతారన్నారు. ఒకవేల ఎంపిక చేసిన గ్రామంలో కనీసం మూడు కేసులు నమోదు కాకపోయినట్లయితే పక్కన ఉన్న గ్రామాల్లో సర్వే చేస్తారని తెలిపారు.

**పౌష్టికాహార సహాయానికి దాతలు ముందుకు రావాలి**

క్షయ పీడితులకు పౌష్టికాహారం ఆరు నెలలపాటు అదనంగా అందించేందుకు జిల్లా అధికారులు దాతల సహాయం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె చెప్పారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్, డాక్టర్ జ్యోతి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు, జగన్ ఎంటర్ప్రైజెస్, సత్యసాయి సేవాదళ్, సైరాక్స్ ఫార్మా సంస్థలతోపాటు మరికొందరు దత్తత తీసుకున్నట్లు ఆమె చెప్పారు. మరింత మంది దాతలు ముందుకు రావలసిందిగా ఆమె కోరారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్ 50వ జన్మదిన వేడుకలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సీఎం జన్మదినాన్ని పురస్కరించుకొని వరుసగా మూడవరోజు చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహణ, భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు వందలాది మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి మరీ తమ సీఎం సీఎం జగన్ కు శుభాకాంక్షలు తెలియజేయతఎమ్మెల్యే జోగారావు అధ్యక్షతన జరిగిన జన్మదినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పరిశీలకులు శోభా హైమావతి పార్వతిపురం మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు గారు పాల్గొనగా వారి సమక్షంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్యన 50 కేజీల కేక్ కట్ చేసి తమ అధినేత సీఎం జగన్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారుసీఎం జగన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటి రోజు నిర్వహించిన క్రీడా %ఊ% రంగవల్లికల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఈరోజు ఎమ్మెల్యే పరిశీలకులు, పార్టీ అధ్యక్షులు నాయకులు చేతుల మీదుగా నగదు బహుమతులు ప్రదానం చేయడం జరిగిందితమ నాయకుని జన్మదినోత్సవం నాడు ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టి తమ నాయకునికి గొప్పగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి అభిమానికి, వైసీపీ కుటుంబ సభ్యులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నామని తెలిపిన ఎమ్మెల్యేసీఎం జగన్ జన్మదినము సందర్భంగా పార్వతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి రక్త నిధి కేంద్రం సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో భారీ స్థాయిలో 400 యూనిట్లుకు పైబడి రక్తం సేకరణసీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరానికి తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, నియోజకవర్గ పరిశీలకులు జిల్లా పార్టీ అధ్యక్షులుపార్వతీపురం అర్బన్: తమ అధినాయకుడి జన్మదినాన వందలాదిమంది బ్రతుకులలో



వెలుగులు నింపేలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మరియు తమ సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజున పార్వతీపురం నియోజకవర్గంలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసుకోవాలని ఉద్దేశంతో గత మూడు రోజులు పాటు పలు క్రీడా సాంస్కృతిక మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదని ఈరోజు ప్రధానంగా జగన్ 50వ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించి వందలాది యూనిట్లు సేకరించడం జరిగినదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియజేశారు. సీఎం జగన్ పుట్టినరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించడమే కాకుండా భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజ మరియు ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడిన ప్రతి ఒక్కరి వైసిపి కుటుంబీకులకు, అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈనాటి సీఎం జగన్ నియోజకవర్గ స్థాయి జన్మదినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పరిశీలకులు శోభ హైమావతి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు పాల్గొనగా పార్వతీపురం సీతానగరం బలిజిపేట పురపాలక సంఘం పరిధిలో గల వందలాది మంది ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వివిధ హెూదాలలో పార్టీ నామినేటెడ్ పదవులను చేపట్టిన వారితోపాటు ఎంతో మంది అభిమానులు తరలివచ్చి మెఘా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేసి తమ అభిమాన నాయకునికి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.రక్తదాన శిబిరం అనంతరం అందరూ సమక్షంలో 50 కేజీల కేక్ ఎమ్మెల్యే పరిశీలకులు పార్టీ అధ్యక్షులు చేతుల మీదుగా కట్ చేసి ప్రజా ప్రతినిధులకు నాయకులకు అందరికీ పంచిపెట్టి ఒకరికొకరు తినిపించుకొని ఘనంగా తమ అభిమాన అధినాయకులు సీఎం జగన్ కి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున నిర్వహించిన క్రీడలలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ అభిమాన నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తాము ఈనాడు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో అంతమందిము కలిసి సేవా కార్యక్రమాల ద్వారా తమ నాయకునికి శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలిపారు. తమ నాయకుని గొప్ప పరిపాలన దక్షతతో తాము ఈనాడు పార్టీ ప్రజా ప్రతినిధులు గాని నాయకులు గాని కార్యకర్తలు కానీ సగర్వంగా తలెత్తుకొని గ్రామాలలో వార్డులలో తిరుగాడగలుగు తున్నామని, ఈ మూడున్నర ఏళ్ల పరిపాలన కాలంలో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పార్టీలకు అతీతంగా పేదవాడు అయితే చాలు అర్హత ప్రేమనికంగా ఎన్నో సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల గడప వద్దకే అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి తమ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారనీ అలాంటి వారి జన్మదినం ఈరోజు సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించుకోవడం తమ అందరికీ చాలా గర్వకారణంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పై వారితోపాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, మూడు మండలాలు మరియు పురపాలక సంఘం పరిధిలో గల ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, స్టేట్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, నియోజకవర్గ స్థాయి వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద యెత్తున పాల్గొనడం జరిగినది.

## ఓటరు జాబిత సవరణ ప్రక్రియను పరిశీలించిన పరిశీలకులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** బుధవారం కాకినాడ గాంధీనగర్ మునిసిపల్ హైస్కూలును సందర్శించిన జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు డా. పి.భాస్కర్. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బి.ఎల్.వో.లతో మాట్లాడారు. కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ పాల్గొన్నారు.

## రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయిస్తే సరిపోతుందని ఆయన స్పష్టం చేశారు. మిల్లర్ల వరకు వెళ్లాల్సిన అవసరం లేదని పునరుద్ఘాటించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద 40 కిలోల 180 గ్రాముల బరువు కచ్చితంగా పాటించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. 40 కిలోల ధాన్యం బరువు, 180 గ్రాముల గోనె సంచి బరువు మాత్రమే నమోదు చేయడం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. పాలకొండ, సీతంపేట, భామిని, వీరఘట్టం మండలాల నుండి కొన్ని సార్లు 80 కిలోలు వస్తున్నాయని, అటువంటి పరిస్థితుల్లో 80 కిలోలు మరియు బస్తా బరువు మాత్రమే తూకం వేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగం పంజుకుందన్నారు. జిల్లాలో 1.91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఖరీఫ్ లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని ఆయన చెప్పారు.

ధాన్యం కొనుగోలు నాణ్యతను కచ్చితంగా పాటించడం ద్వారా మద్దతు ధర వస్తుందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఐదు రకాల నాణ్యతా ప్రమాణాల పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని ఈ మేరకు వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ సహాయకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. రైతుల నుండి ముందుగానే ధాన్యం నమూనాలు తీసుకొని వాటిని పరీక్షించి రైతులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు మిల్లర్లకు మధ్య ఎటువంటి సంబంధం లేదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. జిల్లాలో గోనె సంచులను అలాగే రవాణా చార్జీలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రైతులు కూడా సంచులను ఏర్పాటు చేసుకోవడం, రవాణా చేస్తే రవాణా చార్జీలను చెల్లించే అవకాశాన్ని కల్పించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ చెప్పారు.

ధాన్యం కొనుగోలు పై జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ లను (08963293037, 7702003585) ఏర్పాటు చేశామని రైతులు తమ సందేహాలకు లేదా వివరాలకు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. రైతులు అందించిన ధాన్యాన్ని రాండం అలకేషన్ విధానంలో వివిధ మిల్లులకు కేటాయించే విధంగా రాష్ట్రం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆ మేరకు వాటిని కచ్చితంగా చేపడుతున్నట్లు జాయింట్ కలెక్టర్ చెప్పారు.

# ఉన్నత లక్ష్యాలే ధ్యేయం

**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు ఉన్నత శిఖరాలు సాధించాలనేదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సాలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరాలని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఉన్నారని చెప్పారు. బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు మంచి పాఠ్యాంశాలను డిజిటల్ విధానంలో బోధించుటకు ప్రభుత్వం ఒప్పందం చేస్తుకుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని అందుకు పేదరికం అడ్డు రాకూడదని లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థికి అమ్మ ఒడి పథకం కింద పదిహేను వేల రూపాయలను ఆర్థిక సహాయం చేస్తుందని, మధ్యాహ్నం భోజనం, విద్యా కానుక కిట్లు అందించి వారి బాగోగులకు ముందడుగు వేస్తుందన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు కింద ఫీజు



రీయింబర్స్మెంట్, వసతి గృహాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత సంకల్పానికి విద్యార్థులు అందరూ చేతులు కలపాలని, కృషితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలని పిలుపునిచ్చారు. కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దరంలో విద్య ఆవశ్యకత కలిగి ఉందని విద్యార్థులు దీన్ని గ్రహించి ప్రభుత్వం అందిస్తున్న చేదోడును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతుందని తద్వారా విద్యార్థులకు మంచి ప్రయోజనం చేకూరుతుందన్నారు. విద్యార్థులకు డిజిటల్ తరగతుల నిర్వహణ కొరకు ట్యాబ్ లను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. బై జూస్ సంస్థ శాస్త్రీయ దృక్పథంతో పాఠ్యాంశాలు అందిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ జరుగుతుందని ఇందుకుగాను ప్రభుత్వం 35 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని చెప్పారు. విద్యార్థులు టాబ్ లను సక్రమంగా ఉపయోగించుకొని విద్యలో అభ్యున్నతి సాధించాలని అన్నారు. జిల్లాలో 9952 మంది 8వ తరగతి విద్యార్థులు ఉన్నారని, 1021 మంది ఉపాధ్యాయులకు మొత్తం10973 టాబ్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. టాబ్ తో పాటు అందులో పెట్టిన సాఫ్ట్ వేర్ వెరసి ఒక్కో టాబ్ 32 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు. టాబ్ లు అందుకున్న విద్యార్థులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి టాబ్ లను అందించడం ఆనందంగా ఉందన్నారు. డిజిటల్ విధానంలో చదవగలమా అనే సంకోచానికి ముఖ్య మంత్రి ఫుల్ స్టాప్ పెట్టారని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు కొనే పరిస్థితి లేదని, టాబ్ ల కోరికను సైతం ముఖ్య మంత్రి తీర్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి దా.ఎస్.డి.వి.రమణ, స్థానిక అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఒక సామాన్యుడి మాదిరి గుడికి వెళ్లిన హైకోర్టు న్యాయమూర్తి



అత్యున్నత స్థానాల్లో ఉన్న వారు ఎవరైనా సరే.. తమకున్న స్థాయిని పక్కనపెట్టేసి.. సాదాసీదాగా బయటకు వచ్చి చూడగలిగితే.. బోలెడన్ని దారుణాలు కంట్లో పడటమే కాదు.. చుట్టుపక్కల ఉన్న పరిసరాల్ని.. పరిస్థితుల్ని మార్చాల్సిన అవసరం ఎంత ఉందన్న విషయం ఇట్టే అర్థమవుతుంది. తాజాగా అలాంటి పనే చేశారు ఒక హైకోర్టు న్యాయమూర్తి. చట్టబద్ధంగా తనకున్న ప్రొటోకాల్ ను పక్కన పెట్టేసి.. కుటుంబ సభ్యులతో కలిసి ఒక సామాన్యుడి మాదిరి గుడికి వెళ్లిన ఆయనకు.. ఊహించని షాకులెన్నో తగిలాయి.మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ సుబ్రమణ్యం ఆయన కుటుంబ సభ్యులు కలిసి చెన్నైలోని వడపళని ప్రాంతంలో ఉన్న దండాయుధపాణి టెంపుల్ కు వెళ్లాలని భావించారు. నిబంధనల ప్రకారం ఆయనకు ప్రోటోకాల్ దర్శనం ఉంటుంది. అలాంటివి తీసుకోవటం ఇష్టం లేని ఆయన.. సామాన్య భక్తుడి మాదిరిగా కుటుంబ సభ్యులతో కలిసి గుడికి వల్లారు. స్పెషల్ దర్శనం టికెట్లను కొనుగోలు చేశారు. రూ.50 విలువైన మూడు టికెట్ల కోసం రూ.150 ఇవ్వగా.. రెండు రూ.50 టికెట్లను ఇచ్చి.. మరొకటి రూ.5 టికెట్ ఇచ్చారు. తనకు మాదిరే ఇతర భక్తులకు ఇచ్చే టికెట్ల విషయంలోనూ ఇలాంటిదే జరుగుతుందని గమనించారు.దర్శనం ముగించుకున్న అనంతరం గుళ్లో జరుగుతున్న లోపాలను.. అవకతవకలను గుర్తించిన ఆయన.. దీనిపై మాట్లాడేందుకు ఈవో గది వద్దకు వెళ్లారు. అక్కడ ఈవో అందుబాటులోకి లేకపోవటంతో.. ఆయన ఫోన్ నెంబరు ఇవ్వాలని అక్కడి సిబ్బందిని కోరారు. దీనికి వారు అసభ్యకరంగా మాట్లాడటమే కాదు అవమానించారు. దురుసుగా వ్యవహరించారు. గుళ్లో ఎలాంటి అక్రమాలు జరగటం లేదని వాదించారు. సిబ్బంది దురుసు ప్రవర్తనను స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు హైకోర్టు జడ్జి సుబ్రమణ్యం.పోలీసులు వచ్చిన తర్వాత కూడా ఈవో ఫోన్ నెంబరు ఇచ్చేందుకు ఆలయ సూపరింటెండెంట్ ససేమిరా అన్నారు. దీంతో.. కంప్లైంట్ నమోదు చేసి వారిని కోర్టు ఎదుట హాజరుపర్చాలంటూ ఆదేశాలు జారీ చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. తర్వాత రోజు హైకోర్టు ఎదుట హాజరైన ఈవోపై జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్రమాలపై ప్రజలు కంప్లైంట్లు చేసేందుకు అధికారుల ఫోన్ నెంబర్లు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తన ఫోన్ నెంబరును ప్రజలకు ఇస్తున్న వేళ.. ఈవో నెంబరు ఇవ్వటానికి ఉన్న ఇబ్బంది ఏమిటని తన భార్య తనను ప్రశ్నించినట్లుగా చెప్పారు హైకోర్టు న్యాయమూర్తి. స్థానిక పోలీసులు వచ్చారు కాబట్టి సరిపోయిందని.. లేనిపక్షంలో ప్రశ్నించిన తనను ఇతర వ్యక్తుల మాదిరే ఆలయ సిబ్బంది బయటకు నెట్టేసేవారన్నారు.వందల కోట్ల ఆస్తులు ఉన్న ఆలయంలో ఇలాంటి పరిస్థితి ఉందంటే.. ఇతర ఆలయాల్లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయన్నది ఆలోచించటానికే తనకు భయంగా ఉందన్నారు. సామాన్య వ్యక్తి మాదిరి వెళ్లినప్పుడే సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యలు.. కష్టాలు.. వారు ఎదుర్కొనే ఇబ్బందులు తెలుస్తాయని.. వీఐపీ హెూదాలో వెళితే ఇలాంటివేమీ తెలీవన్నారు. హైకోర్టు జడ్జి గారి మాటలకు తగ్గట్లే.. ప్రముఖులు.. అధికారం చేతిలో ఉన్న వారు సామాన్యుల మాదిరి వెళితే.. అంతో ఇంతో మార్పు వచ్చే అవకాశంఉంటుందంటున్నారు భక్తులు.

## పరవాడలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా పరవాడ గ్రామం సంతబయలు వద్ద గల దివంగత ముఖ్యమంత్రి కి??శే డా?? వై.ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి ఎంపీపీ పైలు వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, జడ్పిటిసి పైల సన్యాసిరాజు పుల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక మరిడిమాంబ కళ్యాణమండపం నందు ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాట తప్పని, మడమతిప్పని నేత , చిరునవ్వే ఆయుధంగా, పోరాడే గుణమే బలంగా , మహానేత వైఎస్ఆర్ ఆశయాలే వారసత్వంగా , పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ గారు రికార్డ్ సాధిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమానికి తండ్రి వై.ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి ఒకడుగు ముందుకేస్తే సి.ఎం జగన్ రెండడుగులు ముందుకేస్తున్నారన్నారు. వేల కోట్ల రూపాయల నిధులను సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాలలోకే అందచేసారన్నారు.అర్హతే ఆధారంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నారన్నారు. తన పాదయాత్రలోనూ, ఎన్నికల సమయంలోనూ ఇచ్చిన హామీలను రెండన్నర ఏళ్ల పాలనలో తొంబై ఎనిమిది శాతానికి పైగా హామీలును నెరవేర్చిన ఘనత దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతుల పక్షపాతిగా జగన్ నిలుస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అవి రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.ప్రజల గుండెల్లో జగన్ సుస్థిర స్థానం సంపాదించుకు న్నారన్నారు. ప్రజా



రంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకారావు, ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు , ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీను సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత భూ హక్కు పత్రాల పంపిణీ వేగవంతం చేయాలి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లాలో భూ హక్కు పత్రాల పంపిణీ పురోగతిని ఆయా మండలాల అధికారులు, పురపాలక సంఘాల కమిషనర్లతో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా..జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రఖర్ జైన్



లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద జిల్లాలో,121 గ్రామాల్లో సర్వే పనులు పూర్తయ్యాయి. ఈ గ్రామాల్లో రైతులకు భూ హక్కు పత్రాలను అందజేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టరు తెలిపారు. వివాదాలకు తావు లేకుండా సర్వే నెంబర్లు, విస్తీర్ణం తదితర వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి భూ హక్కు పత్రాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండల వారీగా పత్రాల పంపిణీ పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవో బీవీ రమణ, జె. సీతారామారావు, వివిధ మండలాల తహశీల్దార్లు, పురపాలక సంఘాల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్‌లో సత్తా చాటిన కోలక చిన్నమ్మడు



**చిలకపాలెం:** స్టేట్ 41వ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపి యన్షిప్-2022 ఇటీవల నెల్లూరులోని ఏసీ సుబ్బా రెడ్డి స్టేడియంలో జరిగిన మహిళల అథ్లెటిక్ పోటీలలో చిలకపాలెం ఉన్నత పాఠశాల పిఈటి కోలక చిన్నమ్మడు మూడు బంగారు పతకాలు రెండు రజిత పతకాలు సాధించి సత్తా చాటారు. 40 ప్లస్ వయస్సు కేటగిరిలో షార్ట్ పుట్ లో బంగారు పతకం, 4X400 మీటర్ రిలే పరుగు పందెంలో బంగారు పతకం, 4X100 మీటర్ రిలే పరుగు పందెంలో బంగారు పతకం, హేమర్ త్రో పోటీలో రజిత పతకం, 100 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం, సాధించి సత్తా చాటారు. గతంలో కూడా చిన్నమ్మడు అనేక రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలకపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమూరు సుబ్రహ్మణ్యం, సిబ్బంది దున్న సురేష్, పట్నాన నాగేంద్రరావు, చావలి శ్రీనివాస్, సీపాన ముకుందరావు, బొంతు రుక్మిణి, తమ్మినేని వెంకటలక్ష్మి, నాయన హరికృష్ణ, వాలంటీర్ ఉపాధ్యాయులు పి అప్పలనాయుడు, పి రాజకుమారి, పి చిరంజీవి, బి చిన్నారి మరి విద్యార్థులు అభినందించారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులకు వల వేసిన కిలాడి లేడీ

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పిఠాపురానికి చెందిన ఒక మహిళ.. నిరుద్యోగులే టార్గెట్ గా వల వేసి... పదుల సంఖ్యలో నిరుద్యోగుల నుంచి లక్షల్లో వసూలు చేసిన ఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే...పట్టణానికి చెందిన కట్టు శిరీష అనే మహిళ పలు ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులే టార్గెట్ గా ..

ఎల్ఐసి, ఇరిగేషన్ తదితర చోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షలు వసూలు చేసింది. పోలీస్ డిపార్ట్ మెంటుకు చెందిన ఒక కానిస్టేబుల్ ను కిలాడి లేడి రెండవ పెళ్లి చేసుకుందని, డబ్బులు అడిగితే...డిపార్ట్మెంట్ పేరుతో తమను బెదిరింపులకు దిగుతుందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రముఖులతో తనకు పరిచయాలు ఉన్నాయంటూ ఫోటోలను తన సోషల్ మీడియా పోస్ట్ చేయడంతో ఆమెను నమ్మి మోసపోయామని బాధితులు చెబుతున్నారు. తాము మోసపోయామంటూ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినా..ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆమె పెళ్లి చేసుకున్న...పోలీస్ శాఖకు చెందిన కానిస్టేబుల్ అండదండలు పుష్కలంగా ఉన్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. తమ డబ్బులు తమకు ఇవ్వాలని సదరు మహిళను కోరగా...తప్పించుకు తిరుగుతుండడంతో బాధితులు ఆమె ఇంటి.ముందు నిరసన చేపట్టారు.

## పది పరీక్ష ఫీజు గడువు పెంపు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు ఈ నెల 24 వరకూ పెంచడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి యస్.డి.వి.రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదానోపాధ్యాయుల వెబ్సైట్ లాగిన్ నుండి అపరాధ రుసుము లేకుండా చెల్లించాల్సిన ఫీజు రూ.125 చెల్లించాలన్నారు.రూ.50 అపరాధ రుసుము తో 29 తేదీ వరకు, రూ.200 అపరాధ రుసుము తో 2023 జనవరి 3, రూ.500 తో 2023 జనవరి 9 వరకు పది ఫీజు చెల్లించడానికి గడువు పెంచడం జరిగిందన్నారు.సంబంధిత పత్రాలతో ఆయా తేదీల్లో ఎస్.ఆర్ ఆన్లైన్ లో మాన్యువల్ హార్డ్ కాపీలను సమర్పించాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం కు ప్రదానోపాధ్యాయులు నామినల్ రోల్స్ ఈ నెల 29 నుండి 2023 జనవరి 9 లోగా సమర్పించాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి డి.జి.ఇ కార్యాలయం కు జనవరి 11 లోగా పంపడం జరుగుతుందని వివరించారు.ప్రదానోపాధ్యాయులందరూ పది పరీక్ష ఫీజును www.bse.ap.gov.in వెబ్సైట్ నుండి పాఠశాల లాగిన్ లో చెల్లించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## కోవిడ్-19 పరిస్థితులపై ఉన్నత అధికారులతో ఆరోగ్యశాఖ మంత్రి సమావేశం

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సూక్ మాండవీయ ఇవాళ ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నత అధికారులతో సమావేశం అయ్యారు. దేశంలో ఉన్న కోవిడ్19 పరిస్థితులపై ఆయన సమీక్షించారు. ఢిల్లీలో ఆయన అధికారులతో మాట్లాడారు. ప్రస్తుతం చైనాలో మళ్లీ కోవిడ్ వేవ్ వస్తున్నట్లు వార్తలు వెలుబడుతున్నాయి. లక్షల సంఖ్యలో మళ్లీ జనం ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉన్నట్లు కూడా వార్నింగ్‌లు వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఉన్న కోవిడ్ పరిస్థితులపై కేంద్ర మంత్రి మాండవీయ సమీక్షించారు.ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ పరిస్థితి సీరియస్‌గా ఉందని, చైనాలో ఏం జరుగుతుందో చూస్తున్నామని, ఆ దేశంలో ఆరోగ్య వ్యవస్థ స్తంభించిపోయినట్లు కాంగ్రెస్ నేమ మనీష్ తివారి ఆరోపించారు. చైనా నుంచి వచ్చే, వెళ్లే విమానాలను నిలిపివేయాలని ఆయన కోరారు. ఇతర దేశాల్లో పెరుగుతున్న కోవిడ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నట్లు కాంగ్రెస్ నేత తెలిపారు.కోవిడ్ వేరియంట్లను ట్రాక్ చేసేందుకు పాజిటివ్ పేషెంట్లకు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# మాస్కులు ధరించడం తప్పనిసరి చేసిన కేంద్రం: ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేలా




**న్యూఢిల్లీ:** చైనాలో మళ్లీ ప్రాణాంతక కరోనా వైరస్ పాజిటివ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. దాని తీవ్రత అనూహ్యంగా విస్తరిస్తోంది. ప్రతి రోజూ వేల సంఖ్యలో కొత్త కేసులు నమోదవుతున్నాయి. మరణాలు సైతం సంభవిస్తోన్నాయి. కోవిడ్ పేషెంట్లతో చైనాలోని పలు నగరాలు అంక్షల్లోకి వెళ్తోన్నాయి. ఆసుపత్రులు, క్లినిక్స్, స్పెషల్ వార్డులు భర్తీ అయ్యాయి. కొత్త పేషెంట్లకు బెడ్స్ దొరకని దుస్థితి ఏర్పడిందక్కడ. మృతదేహాలకు అంత్యక్రియలను నిర్వహించడానికి కూడా చోటు దొరకట్లేదు.

భారత్ హైఅలర్ట్.. చైనాకు మాత్రమే పరిమితం కాలేదు కరోనా వైరస్ పాజిటివ్ కేసులు. పొరుగునే ఉన్న జపాన్, దక్షిణ కొరియాతో పాటు అమెరికా, బ్రెజిల్‌లల్లో కూడా కోవిడ్ తీవ్రత పెరిగింది. భారత్‌లోనూ ఈ మహమ్మారి ఉధృతి ఇప్పుడిప్పుడే కనిపిస్తోంది. కొత్త కేసులు వెలుగులోకి వస్తోన్నాయి. మహారాష్ట్రలో ఒమిక్రాన్ వేరియంట్ లక్షణాలు బయటపడుతున్నాయి. ఏ మాత్రం కూడా నిర్లక్ష్యాన్ని వహించలేని పరిస్థితి దేశంలో నెలకొంది. సెకెండ్ వేవ్ తరహా దుర్భర పరిస్థితులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడానికి రాష్ట్రాలు సిద్ధపడుతున్నాయి.

సమీక్షించిన కేంద్రం.. ఈ పరిణామాలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ భాయ్ మాండవీయ ఇవ్వాళ సమీక్ష చేపట్టారు. ఈ ఉదయం 11:30 గంటలకు దేశ రాజధానిలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యాలయం ఈ సమీక్ష ఆరంభమైంది. ఆరోగ్య శాఖ కార్యదర్శులు, ఆయుష్, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ బెహల్, నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వీకే పాల్, నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ ఆన్ ఇమ్యునైజేషన్ ఛైర్మన్ అరోరా, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మాస్కుల ధారణ తప్పనిసరి.. ఈ సమావేశం ముగిసిన అనంతరం డాక్టర్ వీకే పాల్ విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ మాస్కులను ధరించాల్సి ఉంటుందని సూచించారు. గుంపులు గుంపులుగా ఉన్న ప్రదేశాలతో పాటు ఇండోర్, ఔట్ డోర్స్‌లల్లో మాస్కులను ధరించాలని చెప్పారు. దీర్ఘకాల వ్యాధులు ఉన్న వారు, వయోధిక వృద్ధులు తప్పనిసరిగా మాస్కులను ధరించాలని డాక్టర్ వీకే పాల్ స్పష్టం చేశారు.

ప్రికాషన్ డోస్.. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 27 నుంచి 28 శాతం మంది మాత్రమే ప్రికాషన్ డోస్ తీసుకున్నారని వీకే పాల్ చెప్పారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఈ డోస్‌ను తీసుకునే విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. మిగిలిన వారు కూడా ఈ విషయంలో ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని అన్నారు. ప్రికాషన్ డోస్ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. విమాన ప్రయాణికులపై అంక్షలను విధించడంపై ఇప్పటికిప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

ఎలాంటి పరిస్థితినైనా.. కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. కోవిడ్ ముప్పు ఇంకా పూర్తిగా తొలగిపోలేదని స్పష్టం చేశారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోవిడ్ సర్వైలెన్స్ వ్యవస్థను పటిష్ట పర్చాలని సమీక్షా సమావేశంలో ఆదేశించినట్లు వివరించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించినట్లు చెప్పారు.

## అధినేతపైనే అన్ని కేసులు..వైసీపీ కీలక నేత సంచలన వ్యాఖ్యలు..!



**అమరావతి:** ఏపీ అధికార పార్టీ వైసీపీలో ఒక విషయం హల్చల్ చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేవారికి సంబంధించి ఇటీవల సుప్రీం కోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చింది. నేతలపై నమోదైన క్రిమినల్ కేసులకు సంబం ధించి ప్రత్యేకంగా అఫిడవిట్ తీసుకోవాలని.. నేర స్వభావాన్ని బట్టి వారు పోటీ చేయడానికి అర్హులో కాదో తేల్చాలని.. ఎన్నికల సంఘానికి సూచించింది. ఇప్పుడు ఈ విషయం.. నెల్లూరుకు చెందిన కీలక నాయకుడు మంత్రి కాకాని గోవర్ధన్ అనుచరుల్లోచర్చకు వచ్చింది.ఇటీవల ఆయనపై కోర్టులో పత్రాల దొంగతనానికి సంబంధించి కేసులు నమోదైన విషయం తెలిసిందే. గతంలో టీడీపీ నేత మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి కాకానిపై చేసిన పరువునష్టం దావాకు సంబంధించిన పత్రాలు కోర్టు కార్యాలయం నుంచి చోరీకి గురయ్యాయి. వీటికి సంబంధించి ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇటీవల హైకోర్టు ఆదేశించడంతో పోలీసులు విధిలేని పరిస్థితిలో ఆ పనిచేశారు. అయితే.. ఇప్పుడు ఆయన ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇవి అడ్డంకిగా మారుతాయనేది ప్రతిపక్షాల మాట. ఇదే విషయాన్ని ఆయన అనుచరులు కూడా చర్చించుకుంటున్నారు.

మా నాయకుడు.. కూడా అఫిడవిట్ ఇవ్వాల్సివస్తే.. ఆయనను కూడా పక్కన పెడతారా ? అనేది వీరి ఆవేదన ఆందోళన కూడా. అయితే.. దీనిపై మంత్రి అనుచరుల్లో జిల్లా స్థాయిలో ఉన్న కీలక నేత ఒకరు ఆసక్తిగా వ్యాఖ్యానించారు.సీఎం జగన్పైనే అనేక కేసులు ఉన్నాయి. ఇవి ఉండగా.. మన నాయకుడిపై పెట్టిన కేసులు ఎంత ? ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు ఆసక్తిగా మారుతున్నాయి. ఎందుకంటే.. నాయకులు ఎవరూ కూడా ఇప్పటి వరకు ఇలా జగన్ గురించి వ్యాఖ్యలు చేయలేదు. అయితే.. ఈయన ఇలా వ్యాఖ్యానించడం.. ఇవి అధిష్టానం వరకు చేరడంతో మంత్రిని వివరణ కోరే అవకాశం ఉందని తాడేపల్లి వర్గాలు అంటున్నాయి. మరి దీనిపై మంత్రి కాకాని ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

## ఎఫ్ ఐపివి అదనపు డోసు టీకా వేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ఎఫ్ ఐపివి వాక్సిన్ అదనపు డోసు టీకా వేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు తెలిపారు. సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా నూతనంగా ప్రవేశపెట్టనున్న మూడవ డోసు ఎఫ్ ఐపివి వ్యాక్సిన్ పైన మంగళ వారం వైద్యాధికారులతో జిల్లా ఆసుపత్రి సమావేశ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అధ్యక్షతన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో భాగంగా ప్రస్తుతం చిన్న పిల్లల్లో వేస్తున్న ఓరల్ పోలియో, ఐ పి వి టీకాలతో పాటు అదనపు డోసు 9 నెలల వయసులో ఎఫ్ ఐపివి ని వేయాలన్నారు. ఈ ఎఫ్ఐపివిని పిల్లలకు 6 వారాలు , 14 వారాలు వయసులో వేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ సూచనలు మేరకు వచ్చే సంవత్సరం జనవరి 1 నుండి అదనపు డోసు పిల్లలకు 9 నెలల వయసులో వేయాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా నిర్వహించాలని , నూతనంగా ప్రవేశపెట్టిన మూడవ డోసు ఎఫ్ ఐపివి వ్యాక్సిన్ కు సంబంధించి పిల్లల అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డా. జ్యోత్స్న కిరణ్ టీకాల కార్యక్రమం గురించి శిక్షణను ఇచ్చి వాటి వల్ల ప్రయోజనాలను వైద్యాధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ బి ఎస్ కె సమన్వయాదికారి డాక్టర్ దవళ. భాస్కరరావు , పార్వతీపురం మరియు సీతంపేట డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఒలు డాక్టర్ సి. దుర్గ కల్యాణి , కె. విజయ పార్వతి , ప్రోగ్రాం అధికారి డాక్టర్. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంపై నిప్పులు చెరిగిన సోనియా



బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ అనుసరిస్తున్న విధానాలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ ఇవాళ నిప్పులు చెరిగారు. పార్లమెంటులోని సీపీపీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎంపీల భేటీలో సోనియా గాంధీ న్యాయవ్యవస్థతో కేంద్రం ఘర్షణ, చైనా చొరబాట్లపై కేంద్రాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఇవాళ కేంద్రం సుప్రీంకోర్టుతో అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరిపై మండిపడ్డారు. న్యాయవ్యవస్థను చట్టవిరుద్ధం చేయడానికి పక్కా ప్రణాళిక ప్రకారం ప్రయత్నాలు జరుగుతున్నట్లు సోనియా ఆరోపించారు.పార్లమెంటులో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి)ని ఉద్దేశించి సోనియా ప్రసంగించారు. పదేపదే చైనా చొరబాట్లపై పార్లమెంటులో చర్చకు బీజేపీ ప్రభుత్వం మొండిగా నిరాకరించడం ప్రజాస్వామ్యంపై దానికున్న అగౌరవాన్ని చూపుతుందని సోనియా విమర్శించారు.

వివిధ కారణాలతో మంత్రులు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు సైతం న్యాయవ్యవస్థను విమర్శించేందుకు ప్రయత్నించడం దారుణమని సోనియా గాంధీ విమర్శించారు. ఇది ఎంతమాత్రం సరికాదని ఆమె అన్నారు. దీనికి బదులు సహేతుకమైన సూచనలను అందించేందుకు ప్రయత్నించాలని సూచించారు. కానీ వారు చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే ఇది ప్రజల దృష్టిలో న్యాయవ్యవస్థ గౌరవాన్ని తగ్గించే ప్రయత్నంగా కనిపిస్తోందన్నారు.

మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ పగ్గాలు స్వీకరించిన తర్వాత జరిగిన తొలి సీపీపీ భేటీలో సోనియాగాంధీ వ్యాఖ్యలు ప్రాధా న్యం సంతరించుకున్నాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాల్లో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అదే సమ యంలో చైనా చొరబాట్లను కూడా అడ్డుకోలేకపోతోందని సోని యా ఆరోపించారు. చైనా నుంచి ఎదురవుతున్న చొరబాట్ల సమస్య జాతీయ స్థాయిలో చర్చించాల్సిన అంశమని సోనియా తెలిపారు.

## జాతీయ గణిత దినోత్సవం. (డిసెంబర్ 22)



గణిత శాస్త్రంలో ఎనలేని ప్రజ్ఞ చూపిన శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా దేశమంతటా పాటిస్తారు. శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడు లోని ఈరోడ్ లో జన్మించారు. తల్లిదండ్రులు కోమలతమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్. వీరి స్వగ్రామం కుంభకోణం. సంప్రదాయం, సంస్కృతులను వారసత్వంగా పుణికిపుచ్చుకున్న కుటుంబం వీరిది. జ్యోతిష్యం, లెక్కలలో తల్లి పండితురాలు. జ్యోతిష్యం కొసం లెక్కలకట్టడం దాంతో లెక్కల్లో ప్రాథమిక పరిజ్ఞానం తల్లి దగ్గరే ప్రారంభమైంది. రామానుజన్ ఒకటిన్నర సంవత్సరం వయస్సులో ఉండగా ఆయన తల్లి సదాగోపాన్ అనే రెండో బిడ్డకు జన్మనిచ్చింది. కానీ మూడు నెలలు నిండకుండానే ఆ బిడ్డ మృతిచెందాడు. డిసెంబర్ 1889లో రామానుజన్ కి మశూచి సోకింది. అక్టోబర్ 1, 1892లో రామానుజన్ సొంత ఊరులో ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం ప్రారంభించారు. మార్చి 1894 లో ఒక తెలుగు మాధ్యమం పాఠశాలలోకి రామానుజన్ ని మార్చడం జరిగింది. తరువాత రామానుజన్ తాత కాంచీపురం న్యాయస్థానంలో తన ఉద్యోగం కోల్పోవడంతో, రామానుజన్ తల్లితో సహా కుంభకోణం చేరుకుని అక్కడ కంగాయాన్ ప్రాథమిక పాఠశాలలో చేరారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఏ సంఖ్యనైనా అదే సంఖ్యతో భాగిస్తే దాని సమాధానం ఒకటి అని తెలిపినప్పుడు రామానుజన్ మరి సున్నను సున్నతో భాగిస్తే ఫలితం ఒకటేనా అని అడిగిన ప్రశ్నకు అందరూ ఆశ్చర్యచకితులైయ్యారు. 1903లో స్కూల్ ఫైనల్ తరువాత కుంభకోణం కళాశాలలో చేరారు. అక్కడ గణిత శాస్త్రం పట్ల ఆకర్షితుడై అదే సబ్జెక్ట్ తీసుకున్నారు. 13వ ఏటనే సర్క్యులర్ ఎక్స ఫోనేటల్ ఫంక్షన్స్ మధ్య బంధం పై పరిశోధనలు చేశారు. పాఠశాల స్థాయిలో 1903లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి, ఉపకారవేతనం పొందారు. 1909 జులై 14 న వీరికి జానకి తో వివాహం జరిగింది. తరువాత తన మకాం మద్రాసుకు మార్చి పోర్ట్ కార్యాలయంలో క్లర్క్ ఉద్యోగంలో చేరారు. అక్కడ నెలకు జీతం 25 రూపాయలు. కొంతకాలం అక్కడ పనిచేసి తరువాత కేం బ్రిడ్జ్ యూనివర్సిటీ లో చేరి పరిశోధనా వ్యాసం సమర్పించి యూనివర్సిటీ ఫెలోషిప్ ను పొందారు. వీరి గణిత సిద్ధాంతాలకు అబ్బురపడిన కేం బ్రిడ్జి ప్రొఫెసర్ హార్డీ ఆయనను ఇంగ్లాండ్ కు పిలిపించారు. 1914లో మార్చి 17 న ఇంగ్లాండ్ వెళ్లారు. 1918లో రాయల్ సొసైటీ ఫెలోషిప్ పొంది, దానిని పొందిన తొలి భారతీయునిగా చరిత్రకెక్కారు. రాయల్ సొసైటీ ఉన్నప్పుడు ఎన్నో పరిశోధన వ్యాసాలు రాశారు వీరు. హార్డీ తో కలిసి గణిత పరిశోధన వ్యాసాలు రాశారు. కేం బ్రిడ్జ్ లో ఉండగానే ఈయనకు క్షయ వ్యాధి సోకింది. 19191లో భారత్ కు తిరిగి వచ్చారు. రామానుజన్ ఇంగ్లాండ్ లో స్వయంపాకం చేసుకునేవారు. సరిగ్గా తినకపోవడం మూలాన, నిరంతరం పరిశోధనల వలన కలిగిన శ్రమ వలన ప్రతికూల వాతావరణం పరిస్థితులు ప్రభావం వలన చాలా తీవ్రమైన పరిశ్రమ చేసి 32 పరిశోధన పత్రాలు సమర్పించారు. శరీరం క్రమంగా వ్యాధిగ్రస్తమైంది. తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్ ఉన్న తనను పరామర్శించడానికి వచ్చిన ప్రొఫెసర్ హార్డ్ తో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియచెప్పి ఆయన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేశారు. ఆ సంఘటన గురించి హార్డ్ ఇలా చెప్పారు. నేనోసారి రామానుజన్ ను చూసేందుకు టాక్సీ లో వెళ్ళాను. దాని నెంబర్ 1729 ఈ నెంబర్ చూడడానికి డల్ గా కనిపిస్తోంది. ఇది దుస్సాకునమేమి కాదుకదా అన్నాను. అతడు కాదు ఇది చాలా ఆసక్తికరమైన సంఖ్య, రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేరు వేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యలో ఇది అన్నింటికన్నా చిన్నది అని చెప్పారు. గణితం పట్ల ఆయనకున్న అవాజ్యమైన అనురాగాన్ని, అంకితభావానికి నిదర్శనం. వీటిని టాక్సీ క్యాబ్ సంఖ్యలు అంటారు. శుద్ధ గణితంలో నెంబర్ థియరీ లోని ఇతని పరిశోధనలు, స్ట్రింగ్ థియరీ, కాన్సర్ పరిశోధనల వంటి విషయంలో ఉపయోగ పడుచున్నాయి. రామానుజన్ తన జీవిత చివరి దశలో మ్యాక్ తీటా ఫంక్షన్స్ పై చేసిన పరిశోధనలు చాలా ప్రసిద్ధమైనవి. ఆయన ప్రతిపాదించిన కొన్ని అంశాలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉండడం విశేషం. చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో ఎన్నో సిద్ధాంతాలను తయారుచేశారు. ఎన్నో లెక్కల చిక్కుముడులను విప్పారు. అదే చిన్న వయసులో 33 సంవత్సరాల కె క్షయ వ్యాధితో 1920 ఏప్రిల్ 26 న మరణించారు. ఆయన పేరిట 1962లో ఆయన జన్మదినం సందర్భంగా భారత ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవం గా ప్రకటించింది.

**డా.జె.వి.ప్రమోద్ కుమార్**
**పైడిమెట్ట, 9490833108.**

# కూరగాయల్లో విషపదార్థాలు.. ఇవి ఎక్కువగా తింటే అంతే సంగతులు



మన డైట్‌లో తాజా కూరగాయలు చేర్చుకుంటే.. లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. కూరగాయలలోని పోషకాలు.. శరీరం పనితీరు మెరుగుపడటానికి సహాయపడతాయి. కూరగాయలు ఎక్కువగా తింటే.. హైపర్‌టెన్షన్, గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ లక్షిస్తుంది. కంటి జీర్ణ సమస్యల ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

హార్వర్డ్ నివేదిక ప్రకారం, ప్రతిరోజూ వివిధ రకాల కూరగాయలను తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని 4 శాతం తగ్గించవచ్చు. అంతే కాదు కూరగాయలు రక్తపోటును అదుపులో ఉంచుతాయి మరియు క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. ఆకు కూరలు మధుమేహం, ఊబకాయం, కడుపు వ్యాధులు, కంటి సమస్యల చికిత్సలో కూడా సహాయపడతాయి.

కాని, కొన్ని కూరగాయలను తప్పుగా తింటే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు. కొన్ని కూరగాయల్లో టాక్సిన్స్ ఉంటాయి. మీరు రోజూ తినే కూరగాయల్లో ఎలాంటి విషపూరిత పదార్థాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

క్యారెట్లు, సెలెరీలో ఫ్యూరోకౌమరిన్స్ అనే విష పదార్థం ఉంటుంది. క్యారెట్, సెలెరీని పచ్చిగా ఉన్నప్పుడు ఎక్కువగా తింటే.. కడుపు, పేగులకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ టాక్సిన్ నిమ్మకాయ, ద్రాక్షపండు వంటి సిట్రస్ పండ్లలో కూడా కనిపిస్తుంది.

**రాజ్మా..** చిక్కుళ్లలో లెక్టిన్స్ అనే టాక్సిన్ ఉంటుంది. ఇది ఎర్ర రంగు రాజ్మాలో ఎక్కువగా ఉంటుంది. ఎర్ర రాజ్మా పచ్చిగా తింటే.. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంది. ఎండిన బీన్స్‌ను కనీసం 12 గంటలు నానబెట్టి, కనీసం 10 నిమిషాలు నీటిలో ఉడకబెట్టినప్పుడు లెక్టిన్‌లు నాశనం అవుతాయి.

**అడవి పుట్టగొడుగులు:** అడవి పుట్టగొడుగులలో మస్సిమోల్ , మస్కారిన్ వంటి అనేక విషపదార్థాలు ఉంటాయి. వీటి కారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు, ప్రేగు సంబంధిత రుగ్మతలు, ఆదోళన వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సాధారణంగా పుట్టగొడుగులను తిన్న 6-24 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం తర్వాత లక్షణాలు ప్రారంభమవుతాయి. ఒకవేళ పుట్టగొడుగుల్లో టాక్సిన్స్ ఎక్కువగా ఉంటే.. లివర్, కిడ్నీ, నాడీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. అడవి పుట్టగొడుగులను తినకుండా ఉండటమే మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు.

**టమాటా..** టమాటా, బంగాళదుంప, వంకాయలో.. సోలనిన్, చకోనైన్ అనే టాక్సిన్స్ కనిపిస్తాయి. ఇవి మొలకెత్తిన బంగాళదుంపలు, బంగాళదుంపలపై ఆకుపచ్చని మచ్చలు ఉంటే, పచ్చి టమాటాలలో ఇవి ఎక్కువగా ఉంటాయి. ఈ విషయాలలో విషాన్ని తగ్గించడానికి, వాటిని చల్లని పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి. బంగాలదుంపలకు మొలకలు, ఆకుపచ్చగా ఉంటే.. తినకపోవడం మంచిది. ముఖ్యంగా బంగాళదుంపలు పచ్చిగా తినకూడదు. పచ్చి బంగాళదుంపలో 'గ్లైకోఅల్కలాయిడ్ టాక్సికేషన్' కారణంగా మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

**వెదురు మూలాలు..** ఆసియాలోని అనేక ప్రాంతాలలో వెదురు మూలాలను తింటారు. దీనిలో ప్రొటీన్లు (అమినో యాసిడ్లు), కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు, విటమిన్లు వంటి అనేక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో సైనోజెనిక్ గ్లైకోసైడ్ ఫైటోటాక్సిన్స్ (మొక్కలు ఉత్పత్తి చేసే విష రసాయనాలు) కూడా ఉంటాయి. ఈ రసాయనం కారణంగా.. శ్వాస తీసుకోవడం, రక్తపోటు తగ్గడం, తల తిరగడం, తలనొప్పి, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలను కలిగిస్తుంది. వెదులు మూలలను పచ్చిగా తినకూడదని చెబుతున్నారు.

# ఈ ఆసనాలు ప్రాక్టిస్ చేస్తే.. ఏకాగ్రత పెరుగుతుంది



మనం ఏ పని చేయడానికైనా ఏకాగ్రత అవసరం. ఏకాగ్రత లేకపోతే.. దేనినీ సాధించలేం. ఈ రోజుల్లో బిజీలైఫ్ స్టైల్, ఒత్తిడి కారణంగా.. చాలా మందికి పనుల్లో ఏకాగ్రత లోపిస్తుంది. మీరు కూర్చున్నప్పుడు ఎక్కడో తప్పిపోయినా/ ఏదైనా పని చేస్తున్నప్పుడు వేరే దాని గురించి ఆలోచించడం ప్రారంభిస్తే, మీ మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం. బ్రెయిన్ యాక్టివ్‌గా లేకపోయినా.. ఏకాగ్రత లోపించే అవకాశం ఉంది. వయసు మీద పడుతున్నకొద్దీ శరీరంతో పాటు మెదడుకూ వృద్ధాప్యం వస్తుందన్నది నిజం. మన బ్రెయిన్‌ను యాక్టివ్ ఉంచుకోవడానికి పోషకాహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా అవసరమని చెబుతున్నారు. వీటితో పాటు.. యోగాలో కొన్ని ప్రాణాయామాలు మనిషి బ్రెయిన్ యాక్టివ్‌గా ఉండటానికి. ఏకాగ్రత పెంచడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. సర్టిఫైడ్ యోగా శిక్షకురాలు పవిత్ర దేవాడిగ ఏకాగ్రతను పెంచే.. మూడు యోగాసనాలు మనతో పంచుకున్నారు. మంచం మీద నుంచి లేచి కూర్చోలేని వారు కూడా ఈ ఆసనాలు వేయవచ్చని అన్నారు.

**ప్రాణ ధారణ..**

ప్రాణ ధారణ అనేది ఒక రకమైన ధ్యానం. ఇలా చేయడం వల్ల మీ ఏకాగ్రత మెరుగుపడుతుంది అలాగే మీ జ్ఞాపకశక్తికి పదును పెడుతుంది. ఈ ధ్యానం చేయడం వల్ల పనిలో ఫోకస్ కూడా పెరుగుతుందని అన్నారు. ఈ ధ్యానం చేస్తున్నప్పుడు.. మీ శ్వాస మీద శ్రద్ధ చూపాలి.

**ఎలా చేయాలి..?**

ఇది చేయడానికి, సౌకర్యవంతమైన ప్రదేశంలో కూర్చోండి. ఇప్పుడు మీ శరీరాన్ని రిలాక్స్ ఉంచండి. మీ కళ్లు మూసుకుని, మీ శ్వాసలను లెక్కించండి. పీల్చడం, వదలడం వల్ల శ్వాస యొక్క ఒక చక్రం పూర్తవుతుందని గుర్తుంచుకోండి. మీరు మధ్యలో తప్పిపోయి, లెక్కపెట్టడం మరచిపోతే, మొదటి నుంచి మళ్లీ లెక్కపెట్టడం మళ్లీ మొదలు పెట్టండి. క్రమంగా మీరు అభ్యాసంతో శ్వాసల సంఖ్యను పెంచవచ్చు.

**భ్రమరీ ప్రాణాయామం**

భ్రమరీ ప్రాణాయామం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీరం రికవరీ సామర్థ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది. దీంతో పాటు ఇది ప్రాక్టిస్ చేసే సమయంలో వచ్చే ప్రకంపనల వల్ల ఒత్తిడి, ఆందోళన, ఏకాగ్రత లోపం వంటి మానసిక సమస్యలు నయమవుతాయి.

**ఎలా చేయాలి..?**

పద్మాసనం లేదా సుఖాసనంలో కూర్చొని అరచేతులను ముఖం మీద ఆనించాలి. చూపుడు వేళ్లతో కళ్ల మీద నెమ్మదిగా నొక్కాలి. మధ్య వేళ్లను ముక్కు పక్కన.. ఉంగరం వేళ్లను పెదాల మీద.. చిటికెన వేళ్లను నోటి మీద తాకించాలి. బొటన వేళ్లతో చెవులను నెమ్మదిగా మూయాలి. ఇప్పుడు ముక్కుతో గాఢంగా శ్వాస తీసుకొని మ్.. మ్.. అని చప్పుడు చేస్తూ గాలిని వదలాలి.

**షణ్ముఖి ముద్ర..**

ఏకాగ్రతను పెంపొందించడంలో ఈ యోగాసనం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఇది మన దృష్టిని మరల్చడానికి పని చేసే కళ్లు, చెవులు, నోటిని మూసి ఉంచేటప్పుడు శరీరం లోపల దృష్టిని కేంద్రీకరిస్తుంది.

**ఎలా చేయాలి..?**

ఇందుకోసం పద్మాసనంలో కూర్చోవాలి. వెనుకభాగం నిటారుగా, ఛాతీ, భుజాలు స్టిఫ్‌గా ఉంచాలి. ఇప్పుడు మీ రెండు చేతులను ముందుకి చాచి, మీ పాదాలను తెరవండి. చిటికెన వేలును పెదవి కింద పెట్టండి. ఉంగరపు వేలును పెదవి పైన ఉంచండి. మధ్య వేలిని కళ్ల కింద ఉంచండి. చూపుడు వేళ్లను కళ్ళపై ఉంచండి. బ్రొటనవేళ్లతో చెవులను ప్లగ్ చేయండి. ఇప్పుడు గాలి పీల్చి ఈగ శబ్దం చేస్తూ గాలి వదలండి.

# షుగర్ ఉన్నవారు బంగాళాదుంపలు తినొచ్చా..



బంగాళాదుంపల్ని ఎన్నో రకాలుగా చేస్తారు. బంగాళాదుంప ఫ్రైస్, చిప్స్, ఉడికించి, కాల్చిన, బంగాళాదుంపలను తీసుకోవడం ఇన్సిడెంట్ టైప్ 2 డయాబెటిస్‌తో సానుకూలంగా సంబంధం కలిగి ఉంటుందని అధ్యయనం చెబుతోంది. బంగాళాదుంప ఫ్రైస్, చిప్స్ గురించి ఆలోచిస్తారు. జీవక్రియ ఆరోగ్య సమస్యతో సానుకూలంగా సంబంధం కలిగి ఉంటుంది. ఉడకబెట్టిన బంగాళాదుంపలు, మధుమేహం మధ్య సంబంధం సానుకూలంగా ఉన్నప్పటికీ అది ముఖ్యమైనది కాదని తేలింది. టైప్ 2 డయాబెటిస్ 7,695 సంఘటనలతో మొత్తం 54,793 మంది అధ్యయనంలో పాల్గొన్నారు.

**కూరగాయలు తింటే.** కూరగాయలు తీసుకోవడం, టైప్ 2 డయాబెటిస్ మధ్య విలోమ సంబంధాన్ని అధ్యయనం కనుగొంది. ఇది రోజుకు 200 నుండి 400 గ్రాముల కూరగాయలు తీసుకుంటే12 నుంచి 14 శాతం తక్కువ ప్రమాదం ఉంటుంది.

తక్కువ తీసుకోవడం కోసం విలోమ సంబంధం కోణీయంగా ఉంది. మొత్తం రోజుకి కూరగాయలు తీసుకోవడం మంచిది.

**బంగాళాదుంపలు తినొచ్చా..** షుగర్ పేషెంట్స్ బంగాళాదుంపలు తినడం పూర్తిగా మానుకోవాలా వద్దా అనే విషయంపై ప్రశ్నకు అవుననే సమాధానం వినిపిస్తుంది.

బంగాళాదుంపల్ని చాలా మంది ఇష్టపడతారు. ఇవి అనేక సాంప్రదాయ భారతీయ వంటకాలలో ముఖ్యమైనవిగా ఉంటాయి. వాటిలో పొటాషియం, బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. చర్మం ఫైబర్‌కి గొప్ప మూలం అని డాక్టర్ కృష్ణమూర్తి చెప్పారు. షుగర్ ఉన్నవారి గురించి చెప్పారు. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు, భాగం పరిమాణం ప్రాముఖ్యతపై వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవాలి.

**బంగాళాదుంపల్లో కార్బోహైడ్రేట్స్..** బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచడానికి కారణమవుతుందని చెబుతున్నారు.

కొన్ని రకాల బంగాళాదుంపలు, కుఫ్రీ కుబేర్, కుఫ్రీ ఖాసిగారో, కుఫ్రీ ముత్తు, కుఫ్రీ నవీన్, కుఫ్రి పుష్కా వంటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. వీటిని ఇష్టపడొచ్చొని చెబుతున్నారు. వండే పద్ధతి కూడా ప్రభావాలను ప్రభావితం చేస్తుంది. ఉడికించిన, వేయించిన బంగాళాదుంపలు తక్కువ కార్బోహైడ్రేట్ లోడ్ కలిగి ఉంటాయి. అదే విధంగా ఆకుకూరలు, బెండకాయలు వంటి అధిక ఫైబర్ కూరగాయలతో, పీల్‌తో ఉడికించడం మొత్తం గ్లైసెమిక్ ఇండెక్స్‌ని తగ్గిస్తుంది. ఒకటి గ్లూకోజ్‌లో ఎక్కువ పెరుగదలను నివారించేందుకు భాగం పరిమాణాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు ఈ రుచికరమైన కూరగయల్ని ఆస్వాదించొచ్చు.

**ఎలా వండాలంటే..** అయితే, భాగం పరిమాణాన్ని గుర్తుంచుకోండి. వాడే విధానంలో మార్పులు చేసుకోవాలి. అదే విధంగా గ్లూకోజ్‌లో అధిక పెరుగుదలను నివారించేందుకు తీసుకునే పరిమాణాన్ని కూడా గుర్తుంచుకోవాలి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు ఈ రుచికరమైన కూరగాయను ఆస్వాదించొచ్చు. అయితే, భాగం పరిమాణాన్ని గుర్తుంచుకోండి. వండే విధానంలో కొన్ని మార్పులు చేసుకోవాలి.

వండడం కూడా బంగాళాదుంపలోని పిండి పదార్థం నిర్మాణాన్ని మారుస్తుంది. ఇది గ్లైసెమిక్ ఇండెక్స్, గ్లైసెమిక్ లోడ్ రెండింటినీ ప్రభావితం చేస్తుంది. వంట బంగాళాదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్‌ని పెంచుతుంది. బంగాళాదుంపల్ని ఎక్కువగా ఉడికిస్తే గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుంది. అయితే, బంగాళాదుంపల్ని ఉడికించిన తర్వాత చల్లబరుస్తుంది. రెసిస్టెంట్ స్టార్చ్ మొత్తం.. ఇది తక్కువ జీర్ణమయ్యే పిండి పదార్థాలు, ఇది జీఐని 25 నుంచి 28 శాతానికి తగ్గించడంలో సాయపడుతుందని డాక్టర్ కృష్ణమూర్తి చెబుతున్నారు.

**నూనెలో ఫ్రై చేస్తే..** బంగాళాదుంపలను నూనెలో ఫ్రై చేయడం వల్ల క్యాలరీలు పెరుగుతాయి. గ్లైసెమిక్ లోడ్ పెరుగుతుంది. దీనికి విరుద్ధంగా వెనిగర్, ఇతర ఫైబర్ కూరగాయలు, నిమ్మకాయ వేసి ఉడికించడం వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తగ్గుతుందని చెబుతున్నారు.

భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగకుండా ఉండాలంటే ఫ్రెంచ్ ఫ్రైస్, హాట్ బేక్డ్ బంగాళాదుంపల కంటే సలాడ్ కొంచెం బాగుంటుంది. ఫ్రెంచ్ ఫ్రైస్ కూడా వంట చేసే విధానం కారణంగా ఎక్కువ కేలరీలు, కొవ్వుని పెంచుతాయని చెబుతున్నారు.

# రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగితే.. త్వరగా బరువు తగ్గుతారు..!



బెల్లం న్యాచురల్ స్వీటెనర్. బెల్లంతో చేసిన వంటకాలను తినడానికి చాలా మంది ఇష్టపడతారు. బెల్లంతో మిఠాయిలు, ఖీర్, టీ ఇలా చాలా రకాలు తయారు చేసుకోవచ్చు. బెల్లంలోని పోషకాలు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీనిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్పరస్ వంటి ఖనిజ లవణాలతో పాటు బి కాంప్లెక్స్, సి, బి2, ఈ.., లాంటి విటమిన్లు సమృద్ధిగా ఉన్నాయి. శీతాకాలం మన డైట్‌లో బెల్లం చేర్చుకుంటే.. శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుందని నిపుణులు అంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం, వేడినీటిలో బెల్లం కలుపుకుని తాగితే.. ఆరోగ్యానికి గొప్ప యాంటీడోట్‌లా పని చేస్తుంది. ఇది న్యాచురల్ డైజెస్టివ్ ఎంజైమ్‌లను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ వేగంగా జరిగేలా చేస్తుంది, కిడ్నీ సమస్యలను నయం చేస్తుంది.

ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపతో.. బెల్లం నీరు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

**జులబు తగ్గిస్తుంది..** ఈ సీజన్‌లో.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. బెల్లంలోని పోషకాలు జలుబు, దగ్గు, ఫ్లూ లక్షణాలను తగ్గిస్తాయి. బెల్లంలో.. ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడతాయి. శరీరాన్ని రిలాక్స్ చేసి.. మనం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది..** బెల్లం నీరు శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. బెల్లంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తుంది. శ్వాసకోశ వ్యవస్థ, ఊపిరితిత్తులు, ఆహార పైపులు, కడుపు, పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

**ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..** బెల్లం నీరు.. ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. బెల్లంలో మెగ్నీషియం, విటమిన్లు %బి1, బి%6, సీ మెండుగా ఉంటాయి. దీనితో పాటు, బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మన శరీరం ఇన్ఫెక్షన్లతో సమర్థవంతంగా పోరాడుతుంది.

**బరువు తగ్గుతారు..** బెల్లం వాటర్.. శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం శరీరంలోని ఎలక్ట్రోలైట్, మినరల్ లెవెల్స్‌ను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది. జీవక్రియను పెంచుతుంది, కొవ్వును తగ్గిస్తుంది.

**ఎలా తయారు చేసుకోవాలి..** బెల్లం, చియా సీడ్స్, నిమ్మకాయ, పుదీనా ఆకులు తీసుకుండి. బెల్లం పూర్తిగా కరిగిపోయే వరకు నీటిలో మరిగించండి. 10-15 నిమిషాలు పాటు చల్లారనివ్వండి. దానిలో నిమ్మరసం పిండండి. మీరు దానిలో చియా సీడ్స్, పుదీనా ఆకులు వేసుకుని తాగొచ్చు.

# ఈ ఆహారాలు మీ కొలెస్ట్రాల్ స్థాయిలను సైలెంట్ గా పెంచుతాయి



కొలెస్ట్రాల్ స్వతహాగా చెడ్డది కాదు. ఇది మీ శరీరంలో సహజంగా లభించే పదార్థం. కణాలు మరియు సాధారణ హార్మోన్ల తయారీకి, ఇతర విధులతో పాటు ఇది చాలా అవసరం. మీ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు సమస్య తలెత్తుతుంది. ఇది నియంత్రించబడకపోతే, నిజంగా ప్రమాదకరమైనది మరియు గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది మీ జీవితానికి ప్రమాదం కలిగించవచ్చు. అధిక కొలెస్ట్రాల్ ఇది అనేక కారణాల వల్ల సంభవించవచ్చు, వాటిలో ఒకటి మీరు తినే ఆహారం.

ఇది కొలెస్ట్రాల్‌లో అధికంగా ఉన్న ఆహారాలు మాత్రమే కాదు, మీ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచే సంతృప్త మరియు ట్రాన్స్ ఫ్యాట్స్‌లో ఉన్న ఇతర ఆహారాలు. మీ కొలెస్ట్రాల్ స్థాయిలను రహస్యంగా పెంచే కొన్ని ఆహారాలు మరియు వంటకాలు ఇక్కడ ఉన్నాయి.

**వేయించిన ఆహారాలు**

మీ ఆహారాన్ని వేయించడం వల్ల కాలక్రమేణా మీ కొవ్వు, కేలరీల వినియోగం మరియు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వేయించిన ఆహారాలలో కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అదే వంటకాలు భిన్నంగా వండుతారు. ఫ్రెంచ్ ఫ్రైస్, డోనట్స్ మరియు ఫ్రైస్ వంటి రుచికరమైన జంక్ ఫుడ్స్ చాలా ఉన్నాయి. వేయించిన ఆహారాలలో తరచుగా ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయి. అవి మీ గుండె ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. వేయించడానికి బదులుగా, మీ ఆహారాన్ని ఉడకబెట్టండి.

**కాల్చిన వస్తువులు**

"బేక్డ్" అనే పదాన్ని తరచుగా ఆరోగ్యం ముసుగులో అనారోగ్యకరమైన ఆహారాన్ని విక్రయించడానికి ఉపయోగిస్తారు. కానీ అది? ప్యాక్ చేయబడిన మరియు ప్రాసెస్ చేయబడిన కాల్చిన వస్తువులు. ఇది కాలక్రమేణా మీ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. కాల్చిన చిప్స్ లేదా ఇతర ప్రాసెస్ చేసిన స్నాక్స్‌లో ఇంకా ఎక్కువ కొవ్వు పదార్థం ఉంటుంది. ఇవి ఎక్కువగా రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్‌తో తయారవుతాయి. ఇది మీ రక్తంలో ట్రైగ్లిజరైడ్లను పెంచుతుంది మరియు శరీరంలో మంటను కలిగిస్తుంది. ఈ కాల్చిన-ఆరోగ్యకరమైన ఉత్పత్తులలో ఉపయోగించే వంట నూనెలు మీ రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి.

**ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం**

సాసేజ్ మరియు బేకన్ వంటి ప్రాసెస్ చేయబడిన మాంసాలలో సంతృప్త కొవ్వు మరియు సోడియం అధికంగా ఉంటాయి. ఇది మీ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది.

న్యూట్రిషన్, మెటబాలిజం మరియు కార్డియోవాస్కులర్ డిసీజ్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, క్రమం తప్పకుండా ప్రాసెస్ చేయబడిన మాంసం వినియోగం ఎలివేటెడ్ కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్ స్థాయిల ప్రమాదాన్ని కలిగి ఉంటుంది. తాజా మాంసం ఎంపికలను ఎంచుకోవడానికి ప్రయత్నించండి. మరియు వాటిని మీరే తక్కువ నూనెలో ఉడికించాలి.

చాలా మద్యం రెగ్యులర్ ఆల్కహాల్ వినియోగం పెరిగిన కొలెస్ట్రాల్ స్థాయిలతో సంబంధం కలిగి ఉంటుంది. అతిగా మద్యం సేవించడం వల్ల మీ గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అధిక కొలెస్ట్రాల్ అధిక రక్తపోటు మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉండటం మంచిది. మీరు ఎంచుకుంటే, మితంగా తక్కువ తాగండి.

ప్రమాదకరమైన ఆరోగ్య ప్రమాదాలు ఈ ఆహారాలను పూర్తిగా వదులుకోవాల్సిన అవసరం లేదు. ఈ ఆహారాలను అప్పుడప్పుడు తినండి. అయితే, రోజూ వేయించిన ఆహారాన్ని తినడం మరియు ప్రతిరోజూ మద్యం సేవించడం మీ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది మిమ్మల్ని ప్రమాదకరమైన ఆరోగ్య ప్రమాదాలకు గురి చేస్తుంది.

మీరు ఏమి మరియు ఎంత తింటున్నారో చూడటంతోపాటు, ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్ధారించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బాగా నిద్రపోవడం మరియు ఏదైనా ఒత్తిడిని నిర్వహించడం వంటివి ఇందులో ఉన్నాయి.

# ఆర్‌సీడీ హాస్పిటల్ సమస్యలను పరిష్కరించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్‌సీడీ హాస్పిటల్ నందు సిబ్బంది సమయ పాలనా కరువు సరిగ్గా లేదని దివ్యాంగుల సేవాసంఘం ప్రెసిడెంట్ డా. ఎం. సురేష్ మీనన్ ఆరోపించారు. ఔట్ పేషెంట్స్ పర్యవేక్షణ సమయం సారిగా లేదని ఆరోపించారు. వార్డ్ పర్యవేక్షణ కరువు అయిందని ఆరోపించారు. డాక్టర్స్ కొరతగా ఉందని ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.సురేష్ మీనన్ మీడియా కు తెలిపారు. ఔట్ పేసెంట్స్‌ని నచ్చకపాతే వేరే హాస్పిటల్‌కి వెళ్లాలి అని సిబ్బంది కోరుతున్నారు. అదేవిధంగా హాస్పిటల్‌కి దారి చాలా దారుణంగా ఉన్నాయని వెంటనే కొత్త దారిని నిర్వహించాలి. ఆర్‌సీడీ హాస్పిటల్ సమస్యలపై దృష్టి సారించాలి. అన్ని డిఎంహెచ్‌ఓ అధికారులను కోరారు.

# ఆంధ్రప్రదేశ్ లో వైసిపి పాలనలో శాంతి భద్రతలకు విఘాతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పోలీస్ ఎస్పీ గౌతమి శాలి కి బుధవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో మాచర్ల లో జరిగిన సంఘటనపై దోషులు పై చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఫిర్యాదు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా మాచర్ల అసెంబ్లీ నియోజవర్గంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పల్నాడు లో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని జరుగుతున్న పరిణామాలపై పలుమార్లు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు ఎస్పీ? డీజీపీలకు విజ్ఞప్తులు చేసుకున్న ఎటువంటి చర్యలు తీసుకోలేదని, మాచర్లలో జరిగిన సంఘటన పరిశీలిస్తే కొందరు పోలీసు అధికారులు వైసిపి గుండాలకు వత్తాసు పలుకుతూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నట్లు స్పష్టం అవుతుందని నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పై తప్పుడు కేసులు పెట్టేందుకు పోలీసులు ముందస్తు ప్రణాళిక ప్రకారం 16 డిసెంబర్ శుక్రవారం ఉదయం గుండ్లపాడు గ్రామంలో కార్డెన్ చర్చ నిర్వహించారని అదే రోజు సాయంత్రం బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో 13,14 వార్డుల్లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేస్తుండగా బ్రహ్మానంద రెడ్డి పాల్గొనడం జరిగిందని ఇది చూసి ఓర్వలేక టిడిపి చేస్తున్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అధికార వైసిపి గుండాలు హఠాత్తుగా మారణాయుధాలతో టిడిపి మద్దతుదారుల పై దాడులు చేశారని ఈ సమయంలో పోలీసులు అక్కడే చేరుకొని జూలకంటి బ్రహ్మానందరెడ్డి పోలీస్ స్టేషన్ కి తరలించారని ఆ తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల పై వైసీపీ గుండాలు విశిక్షణారహితంగా దాడులకు తెగబడ్డారని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్రహ్మానంద రెడ్డి గృహాన్ని తగలబెట్టారని అక్కడ ఉన్న వాహనాన్ని కూడా తగలబెట్టారని ఇళ్లపై దాడి చేసి విధ్వంసం సృష్టించారని ఇంత మారణకాండ చేసిన వారిపై కేసులు పెట్టకుండా తిరిగి బాధితులపై కేసులు పెట్టి గుండాయిజాన్ని ప్రోత్సహిస్తున్న ఈ ప్రభుత్వానికి గోరి కట్టే రోజులు దగ్గర పడ్డాయని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. జరిగిన సంఘటనపై జ్యూడిషల్ విచారణ జరిపించిన్యాయం చేయాలనిప్రభుత్వాన్ని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్మోహన్ దొడ్డి జగదీష్ గుర్రాల వాసు మల్ల గణేష్ వానపల్లి కోటేశ్వరరావు బుద్ధ మహాలక్ష్మి నాయుడు అండిబోయిన శేషు బుద్ధ భువనేశ్వరరావు బుద్ధ విశ్వనాథం విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక 84 వ వార్డు జంపా వారి వీధి ఉప్పల వారి వీధి లో సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణమునకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిగుడివాడ అమర్నాథ్ శంకు స్థాపన చేశారు. జిఎంసి నిధుల నుండి 12 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడు తున్నట్టు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లినీలబాబు తెలిపారు. పూజా కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి వైసిపి నాయకులు మందపాటి జానకిరామరాజు, పలకారవి ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పండగలా జగన్ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక డివిఆర్ పార్టీ కార్యాలయంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్ర రావు ఆధ్వ ర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినో త్సవం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లా డుతూ రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందాలంటే విద్యావంతులు ఎక్కువగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పథకం కింద పాఠశాల అభివృద్ధిని చేపట్టి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారన్నారు. ఇదే కాకుండా పాఠశాల విద్యార్థులకు జగనన్న అమ్మవారి పథకం కింద విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేస్తున్నారని అన్నారు. ఇవే కాకుండా జగనన్న హామీలను పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా దేశంలోనే గ్రామ వార్డు సచివాల వ్యవస్థను తీసుకొచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అని అన్నారు. ఈ కార్యక్రమాలు పాల్గొన్నవారు 80 కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ , కొణతాల సత్యనారాయణ, బొడ్డపాటి చిన్న రాజారావు, శిల్పరశెట్టి బాబి, యల్లపు చంద్రమోహన్, డి. వీ నరసింహారావు, దాడి ఈశ్వరరావు, కర్రీ దివాకర్, కోటిపల్లి జేజి బాబు, జి భాగ్యలక్ష్మి, విల్లూరి ప్రసాద్, మేడిశెట్టి సత్తిబాబు, దొడ్డి రమణ, రేబాక మధు బాబు, కటారి దేవుడు, మొగల్పెల్లి సుబ్బారావు, గాడి మాధురి నాయుడు, మొల్లి రమణబాబు తదితరులు పాల్గొ న్నారు. అలాగే ఎన్టీఆర్ హాస్పిటల్ శిల్ప శెట్టి బాబి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు వివి రమణ రైతు భారతి లో వికలాంగులకు స్వీట్లు పండ్లు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు.

# నగర బీసీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర బీసీ కార్యాలయం లో నగర బీసీ అధ్యక్షులు సత్యాల సాగరిక ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మత్స్య కార్య డైరెక్టర్ విజయ్ చంద్ర , మాజీ మార్కెటింగ్ చైర్మన్ ఎల్లంపల్లి రాజబాబు , సిటీ జనరల్ సెక్రెటరీ సత్యాల వెంకట , ఈస్ట్ సీసెల్ ప్రెసిడెంట్ విక్టరీ , నగర పద్మశాలి ప్రెసిడెంట్ వానపల్లి ఈశ్వర్ , గోల్కొండ శంకర్, ఆనంద్, సీనియర్ మహిళ నాయకులు జ్యోతి , భవాని , బంగారమ్మ, 21 వ వార్డు మహిళా ప్రెసిడెంట్ విజయలక్ష్మి , 21 వ వార్డు ప్రెసిడెంట్ రవి ,ఆనంద్, కాశి,కమల్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన కార్యక్రమం

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన కార్యక్రమాలలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ.

ఈరోజు చోడవరం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ మరియు రక్తదానం శిబిరంలి, నిర్వహించారు. అనంతరం లిచోడవరం ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న పేషెంట్లకు శాసనసభ్యులు చేతుల మీదుగా లిపళ్ళు, రొట్టె, పంపిణీ చేయడంలి జరిగింది..

అనంతరం లిచోడవరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మొక్కలు మొక్కలు నాటే కార్యక్రమంలోలి పాల్గొన్నారు..

ఈ కార్యక్రమంలో చోడవరం ఎంపీపీ గాడి కాసు గారు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యరావుగారు, పల్లా నర్సింగరావు గారు, ప్రభుత్వ హాస్పిటల్ చైర్మన్ జ్యోతుల రమేష్, మండల పార్టీ ప్రెసిడెంట్ దొడ్డి వెంకటరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ దేవరపల్లి సత్య , వెంపల ఆనంద్, ex zptc బొడ్డేడు సూర్యనారాయణ , బండవోలు సర్పంచ్ ముడెడ్ల శంకర్రావు, సర్పంచ్ బండి శ్రీను, టెలికాం బోర్డ్ మెంబర్ వేచలపు ప్రకాష్, మరియు సర్పంచులు ఎంపీటీసీలు,పార్టీ ముఖ్య నాయకులు,పార్టీ మహిళా ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు పాటించాలి



**పార్వతీపురం/భామిని, చోడవరం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి గమ్యాలను సురక్షితంగా చేరాలని మోటారు వాహన తనిఖీ అధికారి టి.వేణుగోపాల్ పేర్కొన్నారు. బామిని జూనియర్ కాలేజి, ఉన్నత పాఠశాలల విద్యార్థలకు రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలను రవాణా శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మోటారు తనిఖీ అధికారి మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. వాహనాలను నడిపేటప్పుడు అన్ని రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కారులో సీటు బెల్టు వేసుకోవాలని, మోటారు వాహనంపై వెళ్ళేటప్పుడు హెల్మెట్ ఉండాలని, మద్యం సేవించరాదని అన్నారు. వాహనం నడిపే సమయంలో రహదారిపై దృష్టి కేంద్రీకరించి ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రహదారుల మలుపుల వద్ద లేదా చిన్న రహదారుల వద్ద ఓవర్ టేక్ చేసే ప్రయత్నాలు చేయరాదని ఆయన సూచించారు. వాహన కండిషన్ ముందుగా పరిశీలించుకోవాలని ఆయన చెప్పారు. రహదారిని పరిశీలించి అందుకు తగిన విధంగా నడపడం ద్వారా సురక్షితంగా గమ్యాన్ని చేరగలమని పేర్కొన్నారు. వాహనం నడిపే సమయంలో నిర్లక్ష్యం ఉండరాదని, తమ కుటుంబాలు గుర్తుకు రావాలని ఆయన సూచించారు. ఇంటి యజమాని మృతి చెందితే ఆ ఇంటికి అనేక కష్టాలు, నష్టాలు ఎదురవు తాయని ఇది ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని దాన్ని సార్థకత చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డా.పి. నారాయణ రావు, సహాయ మోటారు వాహన తనిఖీ అధికారి జి ఎస్.ఎస్. రామ కృష్ణ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శివ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పందెములో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం



**చోడవరం/దేవరాపల్లి (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా, చీడికాడ మం, చుక్కుపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పందాలు నిర్వహించారు. ఈ ఎడ్ల పందాల పోటీలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి, విజయనగరం, కాకినాడ, కోనసీమ, విశాఖ, పశ్చిమగోదావరి జిల్లాల నుండి 15 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. పోటీలో గెలిచిన మొదటి మూడు బహుమతులు కాకినాడ జిల్లాకు దక్కాయి.అనంతరం విజేతలైన వారికి మంత్రి చేతుల మీదుగా నగదు, బహుమతులను ప్రదానం చేశారు. రాష్ట్రం ఎక్కడ లేని విధంగా సీయం జగన్ జన్మదినవేడుకలను నిర్వహించిన చుక్క పల్లి గ్రామ వైసీపీ నాయకులను మంత్రి ముత్యాల నాయుడు అభినందించి, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఉరుకోటి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ, స్థానిక జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి, ఎంపీపీ కురచ జయమ్మ, సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాస్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 12వ వార్డు లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 12వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ ఆధ్వర్యంలో ఆరిలోవ లో గల అమ్మానాన్న వెల్ఫేర్ అసోసియేషన్ లో కేక్ కటింగ్ నిర్వహించారు.. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు వైసిపి అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి సత్తిమందా రెడ్డి, నగరాల డైరెక్టర్ మీనాక్షి, సీనియర్ నాయకులు బాల రాజు, మోహన్, సుజాత, రాజులమ్మ, శ్రావణి, మైనారిటీ విభాగం హుస్సేన్, సూర్యారావు, కిషోర్, రాజు, వరహాలు, సత్యనారాయణ, అప్పలరాజులు పాల్గొన్నారు.




# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన సంబరాలు : అమర్నాథ్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సంబరాలు అంబరాన్ని అంటాయి. వేలాది మంది కార్యకర్తలు, నాయకులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పండుగగా జరుపుకొన్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆస్పత్రి డాక్టర్లు సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ రక్తదానం చేశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి రక్తదానం చేశారు. అంతేకాదు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అందుకుంటున్న వారిలో పలువురు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనడం గమనార్హం. ఇటువంటి సేవా కార్యక్రమాలతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మరో 30 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలిస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కోట్లాదిమంది ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్న జగన్మోహన్ రెడ్డి మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్ఆర్సిపి నాయకులు ఆకాంక్షించారు.జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎం.పీ బిశెట్టి వెంకట సత్యవతమ్మ, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ ఎస్.ఏ. రెహమాన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు జానకిరామరాజు తదితరులు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్ర ప్రజల హృదయాల్లో సముచిత స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ముఖ్యమంత్రిగా ఎదిగిన జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలలో సమూల మార్పులు తీసుకువచ్చి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి ఒకరే అని అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి మరో 30 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పరిపాలించే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

పార్టీ పరిశీలకులు ఎస్.ఏ. రెహమాన్ మాట్లాడుతూ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని పెద్ద మెజార్టీతో గెలిపించవలసిన బాధ్యత మనపై ఉందని కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఒక పండుగ జరుపుకుంటున్నామని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువుగా తీసుకురావాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆమె ఆకాంక్షించారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అవిశ్రాంతంగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలతో పాటు, అనేక పార్టీలు ఏకమై ఆయనపై విమర్శలు గుప్పిస్తున్నారని, ఇటువంటి తరుణంలో వైసిపి కార్యకర్తలు అంతా సైనికులుగా పనిచేసి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఇలా ఉండగా జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మంత్రి అమర్నాథ్ బహుమతులు అందజేశారు. భారీ రక్తదాన శిబిరానికి సహకరించిన మంత్రి అమర్నాథ్ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు సత్కరించారు. కాగా జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాలు పురస్కరించుకుని అనకాపల్లి సచివాలయ సిబ్బంది మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని మంత్రి అమర్నాథ్ పేరుపేరునా అభినందించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్యాబ్ల పంపిణీ - కొంకుదురు ఉన్నత పాఠశాలలో ప్రత్యక్ష వీక్షణం



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అందిస్తున్న ట్యాబ్ లను 8వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కొంకుదురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొవ్వూరి అమ్మిరెడ్డి అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లిలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్ల పంపిణీని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ సహాయంతో స్థానిక విద్యార్థులకు చూపించిన అనంతరం అమ్మిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మన పాఠశాల లోని విద్యార్థులకు కూడా బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్లను అందజేయడం జరుగుతుందని వాటిని సరైన రీతిలో ఉపయోగించు కోవాలని ఆయన సూచించారు. తదుపరి గురువారం జరగనున్న జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ సంఖ్య 1729 ఆకారంలో కూర్చొని విద్యార్థులు ఘననివాళులు అర్పించారు.

## ఘోషా ఆసుపత్రికి పరికరాలు బహూకరణ



**విజయనగరం:** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని ఘోషా ఆసుపత్రికి రూ.లక్ష విలువైన పరికరాలను విరాళంగా అందజేశారు. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి, నియోజక వర్గ పరిశీలకులు, ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్ (లల్లు) ఈ పరికరాలను బుధవారం ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు అందజేశారు. ఇందులో నాలుగు స్ట్రెచర్‌లు, బి.పి. యంత్రం, స్టెతస్కోప్‌లు వున్నాయి. ఆసుపత్రిలో ఈ పరికరాల అవసరం ఎంతగానో వుందని ఇటీవలి కాలంలో ఆసుపత్రిని సందర్శించినపుడు ఆసుపత్రి వైద్యులు తనకు చెప్పారని, అందుకే పార్టీ తరపున ముఖ్యమంత్రి గారి జన్మదినం సందర్భంగా అందజేశామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి చెప్పారు. ఆసుపత్రికి ఏ అవసరం వచ్చినా తమ పార్టీ ద్వారా సహకరించేందుకు సిద్ధంగా వున్నామని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి చెప్పారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో వున్న బాలింతలు, గర్భిణీలకు డిప్యూటీ స్పీకర్ తదితరులు పళ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు.

# టమాట రైతుల కష్టాలు ఎవరికి ఎరుక



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైతులు పండించిన టమాట కి గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే పార్వతీపురంలో కూరగాయలకు సంబంధించి ప్రత్యేక స్టోరేజ్ నిర్వహించాలని కోరుతూ కొమరాడ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం బుధవారం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి అలాగే అరకు పార్లమెంట్ కొమరాడ రైతు నాయకులు బత్తిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు టమాట రైతుల బ్రతుకులు రోజురోజుకు దివాలా తీసే పరిస్థితి ఉందని ఒకవైపు ఏనుగులు బెడద ఇంకవైపు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో కొంతవరకు పండించిన టమాటా కు గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కనిపిస్తుందని ఎందువల్ల అంటే మే,జూలై,ఆగస్టు,నెలలో కిలో టమాట 70 నుండి 80 రూపాయలు ఉంటే ఈరోజు డిసెంబర్ నెల వచ్చేసరికి కిలో టమాట పళ్ళు ధర రెండు రూపాయలు మూడు రూపాయలు గాను ఎగతాళిగా కొ నే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో ఆర్థికంగా అప్పుల పాలై చాలా ఇబ్బందులకి గురవుతున్నారని ఇలాంటి సందర్భంలో ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి కొమరాడ గరుగుబిల్లి పార్వతీపురం మండలాలకు సంబంధించి అనేక గ్రామాల్లో రైతులు పండించిన,టమాటా, వంకాయలు, బీరకాయలు,అరట, మొక్కజొన్న, క్యా బాజీ,మిరప, దొండ,బీర కాకరకాయల, చిక్కుడుకాయలు మిగతా రైతులు పండించిన పంటలన్నీ కూడా ఉదయం వేళ పార్వతీపురం మార్కెట్ కి ఆటోలతో తెచ్చుకోవడం జరుగుతుందని ఇలాంటి సందర్భంలో రవాణా చార్జీలు కూడా ఎక్కువగా పెరిగే పరిస్థితి ఉందని కనీసం పండించిన టమాట లకు కనీసం ఆటో రవాణా చార్జీలు కూడా రాని పరిస్థితి కనిపిస్తుందని ఇలాంటి సందర్భంలో ఈరోజు 25 కేజీల ప్లాస్టిక్ ట్రేను ?100 కి 120 కి కొనే పరిస్థితి ఉందని అలాగే ఆశీలు కూడా ఒక్క ప్లాస్టిక్ ట్రేడ్కు ఐదు రూపాయలు కట్టించుకుంటున్నారని కనీసం మౌలిక సౌకర్యాలైన నీడ గాని నిలవడానికి లేని పరిస్థితి ఉందని అటు ఒరిస్సా ఇటు ఆంధ్రకు వచ్చే వాహనాలు మధ్య విపరీతమైన రద్దీప్రాంతంలో రైతులు తాము పండించిన పంటలను భయభ్రాంతులను చెంది తక్కువ రేట్ కి అమ్ముకునే పరిస్థితి ఉందని కావున ఈ లాంటి సందర్భంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ పార్వతీపురం మన్యం జిల్లా రైతులందరూ భరోసా కల్పించే విధంగా దయవుంచి పార్వతీపురంలో కూరగాయల ప్రత్యేక స్టోరేజ్ నిర్మించి కూరగాయలు పండించిన రైతులకు గిట్టబడుదల కల్పించాలని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మిక్కిలి వినయ పూర్వకంగా కోరుతున్నాము ఈ నిరసన కార్యక్రమంలో శ్రీనివాసరావు పోలి నాయుడు సాంబమూర్తి వెంకట్రావు శివుని నాయుడు తిరపతి రావు ఆది బాబు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లో పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమెన్ 2వజోన్ 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ సెక్టార్ - 2 లో ఓల్డ్ ఏజ్ హోమలోని వృద్ధులకు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయ కులు ఇజ్జాడ సత్యనారాయణ సూర్య ప్రభ దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన, దుప్పట్ల పంపిణీ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా అమ్మానాన్న వెల్ఫేర్ అసోసియేషన్లో ఉన్న వృద్ధులకు వైయస్సార్ వీరాభిమాని సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ సూర్య ప్రభ దంపతులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆ భగవంతుడు ఆయన వెన్నంటూ ఉండి కాపాడుతూ ఇటువంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల హృదయాలు గెలిచిన మనిషిని ప్రతి పేదవాడి గుండెల్లో ఆయన చిరస్థాయిగా ఉంటారని మరో 30 ఏళ్ల పాటు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అందుకు మీ అందరి ఆశీస్సులు ఆయనకు ఉండాలని మేయర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి నాయకులు గొలగాని శ్రీనివాస్, 11వ వార్డ్ అధ్యక్షులు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు పద్మ, వార్డ్ బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాస రావు, బీసీ సెల్ డైరెక్టర్ కె మోహన్ రావు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తే లక్ష్యంగా విద్యా సంస్కరణలు



**విజయనగరం:** విద్యార్థినీ, విద్యార్థుల బంగారు భవిష్యత్తే ప్రధాన లక్ష్యంగా విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దానిలో భాగంగానే ఉచిత ట్యాబ్ల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పలు సంస్కరణలు చేసిందని గుర్తు చేశారు. ఒక పక్క చదువు, మరో పక్క బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తోందని ఉద్ఘాటించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ల్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన స్థానిక ధర్మపురి జిల్లా పరిషత్ వేదికగా జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారితో కలిసి బుధవారం ప్రారంభించారు.

కార్యక్రమంలో భాగంగా ముందుగా పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులు సౌజన్య, హరినాథ్, ఆంగ్లంలో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి అమలు చేస్తున్న విద్యారంగ సంబంధిత పథకాల గురించి వివరించారు. వీరిని డిప్యూటీ స్పీకర్, కలెక్టర్ అభినందించి ఆశీర్వదించారు.

ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ట్యాబ్ల్ పంపిణీ ఉద్దేశాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థీ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి అమ్మ ఒడి పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. విద్యారంగంలో గతానికి.. వర్తమానానికి చాలా బేధం ఉందని, మార్పు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడటమే దీనికి మార్పుకు నిదర్శనమని డిప్యూటీ స్పీకర్ అన్నారు. అమ్మ ఒడి, నాడు - నేడు, వసతి దీవెన, విద్యా దీవెన, జగనన్న విద్యాకానుక తదితర పథకాలు విద్యారంగంలో ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడ్డాయని, ప్రభుత్వ బడుల్లో చేరేవారి సంఖ్య పెరిగిందని పేర్కొన్నారు. అనంతరం విజయ నగరం నియోజకవర్గానికి సంబంధించి 260 మంది విద్యా ర్థులకు డిప్యూటీ స్పీకర్, కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ట్యాబ్ల్ అందజేశారు.

**ఏపీలోనే ఇలాంటి వసతులు, సౌకర్యాలు**

జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌లోనే ఇలాంటి అద్భుత అవకాశాలు, వసతులు అందుబాటులో ఉన్నాయని వీటిని సద్వినియోగం విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రయివేటుకు ధీటుగా ఈ రోజు వసతులు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా 457 పాఠశాలలను ఎంపిక చేసి ట్యాబ్ల్ అందజేసేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. 18 వేల మంది విద్యార్థులు, 2457 మంది ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరనుందని వివరించారు. బైజ్యూస్ కంటెంట్ తో కలిపి ఒక్కో ట్యాబ్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.32 వేలు కేటాయించిందని తెలిపారు. వీటి నిమిత్తం జిల్లాకు రూ.58 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ వివరించారు.

కార్యక్రమంలో డీఈవో లింగేశ్వరరెడ్డి, ఏపీసీ స్వామినాయుడు, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డు లో మహిళలకు చీరలు పంపిణీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్. జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి అక్క ర మా ని విజయనిర్మల ఆదేశాలు మేరకు రాష్ట్ర వాణిజ్య విభాగం పిలుపు మేరకు, తూర్పు నియోజకవర్గం పరిధిలో 13వ వార్డులోజన నేతకు కేక్ కటింగ్ చేసి , పేద మహిళలకు చీరలు పండ్లు పంచారు. ఈ కార్యక్రమం లో తూర్పు నియోజకవర్గం సీనియర్ నాయకులు గుడపాటి విక్టర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, సత్యాల సాగరిక, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు వానపల్లి ఈశ్వరరావు, బీసీ అధ్యక్షులు, సీనియర్, నాయకులు, పి. బాలరాజు , ఎస్ వెంకట్, పారిపల్లి రామారావు, కోరుకొండ శంకర్, కే.కే రాజు, గేదెల ఆనంద, నేమలి నాని,మహిళలు, కార్యకర్తలు, పాల్గొని జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.